# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం ప్రభాత వార్త

ఆదివారం 25, ఆగష్టు 2024 16 పేజీలు





## గిరిజనులు అభివృద్ధి చెందడమే ప్రభుత్వం ధ్యేయం

-అన్ని పథకాలకు 100 శాతం సబ్సిడీ అందిస్తాం

- ట్రైకార్ చైర్మన్ తేజావత్ బెల్లయ్యనాయక్

3 లో..






ప్రైవేట్ వ్యక్తులతో నిశి రాత్రిలో తనిఖీలు

రహదారుల వెంబడే దోపిడీ..

లబోదిబోమంటున్న వాహనదారులు

### జిల్లా ట్రాన్స్‌పోర్ట్ శాఖలో..

# అవినీతి రవాణా

## వామ్మో..."వాకాదాని" అవినీతి లీలలు

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త: జిల్లా రవాణా శాఖలో అవినీతి రవాణా యథేచ్ఛగా సాగుతోంది. ఆ శాఖ ఉన్నతాధికారి నిశిరాత్రి ప్రైవేట్ వ్యక్తులను బ్రోకర్లుగా నియమించుకుని రోడ్ల వెంబడి దారి దోపిడిదారులను మరిపించే విధంగా వాహనాలను ఆపి "వాకదాని" అడ్డగోలుగా దోపిడి సాగిస్తున్నారు. పొరుగునే ఉన్న మానుకోట జిల్లాలో ఇటీవల ఏసిబి అధికారులు పంజా విసిరి జిల్లా రవాణా శాఖ అధికారి గౌస్ పాషను పట్టుకున్నప్పటికీ ఇక్కడి జిల్లా రవాణాశాఖ అధికారిలో ఏ మాత్రం భయం కనిపించకపోవడంతో అంతులేని అవినీతి ఏరులై పారుతోంది. కార్యాలయంలో ప్రతిరోజు తమ చేతికి మట్టి అంటకుండా మధ్యవర్తులను నియమించుకుని వాళ్ల కోడ్ వేసిన వాహనదారుల ఫైళ్లను అప్రూల్ చేస్తూ రెండు చేతుల దోచుకుంటున్నారు. జిల్లా రవాణాశాఖ కార్యాలయం వద్ద 150మంది వరకు ప్రైవేట్ ఏజెంట్లు ఉన్నారు. ఈ ఏజెంట్లు కూడా ఉన్నతాధికారి నియమించుకున్న వ్యక్తులకు ఆమ్యామ్యాలు ఇస్తేనే ఫైల్ కదులుతున్నాయి. ప్రైవేట్

2 లో..



# పత్రికల్లో వార్తలు.. రాకుండా చూడండి

ప్రభాతవార్త-అశ్వారావుపేట : అనగనగా అదో ప్రజాహిత సంస్థ. మనందరి ఆకలితీర్చే ఒక కీలక రంగాన్ని నడిపే గురుతర బాధ్యతను నెత్తికెత్తుకుని.,నిజాయితీతో మెలగాల్సిఉన్న వ్యవస్థ. కానీ గడచిన రెండు దశాబ్దాలుగా అవినీతి ఆరోపణలతో భ్రష్టుపట్టిపోతున్నది. ఒకరోజు కాకుంటే మరోరోజైనా ఈ వ్యవస్థకు పట్టిన చీడపురుగుల అవినీతి కాలం చేస్తుందని ఆశిస్తున్న వారందరికీ నిరాశే ఎదురవుతున్నది. ఈ అవినీతి జలగల కాసుల కాంక్ష నానాటికీ మితిమీరిపోతున్నది. ఎందులో ఏవిధంగా డబ్బు దోచుకున్నారని అడిగితే..అసలెందులో దోచుకోలేదో చెప్పడం చాలా కష్టం. ఇలాంటి దౌర్భాగ్య వ్యవస్థలోని అక్రమాల కథలు రోజుకో మలుపు తిరుగుతున్నాయి. రాష్ట్రస్థాయిలో జరుగుతున్న అనేక పర్యవసానాలు ఆందోళనకరంగా తయారయ్యాయి. ఇందులో ఈరోజున కొన్ని ప్రధాన అంశాలను పరిశీలిద్దాం.

2 లో..

రాజధాని నుంచి అత్యవసర ఆదేశాలు

ఆ ప్రజాసంస్థని మట్టికరిపిస్తున్నారు

రూ.కోట్ల అవినీతి ఆరోపణలతో భ్రష్టుపడుతున్నారు

ఈస్టిండియా కంపెనీలా ఆ కార్పొరేట్ మిన్నాగు

అమాత్యుణ్ణి బదనాం చేస్తున్నారని అభిమానుల ఆందోళన

రోమ్ తగలబడుతుంటే సర్కార్ ఫిడేలు వాదన




## నూతన ఆర్‌వోఆర్ చట్టం ముసాయిదా బిల్లుపై సలహాలు, సూచనలు అందజేయాలి

కలెక్టర్ జితేష్ వి పాటిల్

16 లో..

## విజృంభిస్తున్న డెంగ్యూ, టైఫాయిడ్ జ్వరాలు

అప్పులపాలవుతున్న సాధారణ, మధ్య తరగతి కుటుంబాలు

సాధారణ జ్వరమని నిర్లక్ష్యం చేస్తే అంతే..

పడిపోతున్న ప్లేట్‌లెట్స్



8 లో..

# జిల్లా ట్రాన్స్‌ఫోర్ట్ శాఖలో అవినీతి రవాణా

(మొదటి పేజీ తరువాయి..)

అసిస్టెంట్‌లను నుంచే లంచాల రూపంలో వసూళ్లకు పాల్పడటం విస్మయం కలిగిస్తోంది.

**– ఆయన ఇంచార్జ్ మాత్రమే....దోపిడీలో ఫుల్ చార్జ్ –**

ఖమ్మం ఆర్డీఏ కార్యాలయంలో పనిచేసిన రవాణాశాఖ అధికారి దీర్ఘకాలిక సెలవుపై వెళ్లడం జరిగింది. ఇక్కడే ఎంవీఐగా పనిచేస్తున్న వాకాదానికి రవాణాశాఖ కమీషనర్ ఇంచార్జ్ డిటీఓగా బాధ్యతలు అప్పగించారు. ఇంతకు మించిన అవకాశం సమయం దొరకదనే ఉద్దేశ్యంతో తాను నమ్మిన ఇద్దరు ప్రైవేట్ వ్యక్తులను బ్రోకర్లుగా నియమించుకుని అంతులేని అవినీతికి తెరలేపారు. లెర్నింగ్ లైసెన్స్ మొదలుకుని వాహనాలు రిజిస్ట్రేషన్లు అన్నింటికి అదనపు ముడుపులు చెల్లించాల్సిందే లేదంటే వాహనదారులు కాళ్ల చెప్పులరిగేలా తిరిగాల్సిందే. వాకాదాని అవినీతి పర్వంపై కార్యాలయం సిబ్బందే అవాక్కవుతున్నారు. జిల్లా కార్యాలయంలోనే విలాసవంతమైన చిన్నపాటి అనధికార ఆఫీసును ఏర్పాటు చేసుకుని ఇక్కడే తన సామాజిక వర్గానికి చెందిన ఇరువురు డబ్బులు వసూలు చేసి ఆయనకు అందిస్తున్నారు.

**నిసీతరాత్రి రోడ్ల వెంబడి వసూళ్ల దందా...!**

నిసీతరాత్రి తనిఖీల పేరుతో ప్రైవేట్ బ్రోకర్లను వెంట తీసుకుని శ్రీశ్రీ సర్కిల్, ఇండస్ట్రీయల్ ఏరియా, బోనకల్ క్రాస్ రోడ్డు, ముదిగొండ అడ్డ రోడ్డు, కోదాడ క్రాస్ రోడ్డు, మారెమ్మగుడి చౌరస్తా, వరంగల్ క్రాస్ రోడ్డు, వెంకటగిరి క్రాస్ రోడ్డు, బంగ్లా రోడ్డులలో ఏరియాలో మాటు వేసి వాహనాలను నిలిపి పత్రాల పరిశీలన పేరుతో డబ్బులు దండుకుని వాహనదారులను హడలెత్తిస్తూ డబ్బుకోసం పీల్చి పిప్పిని చేస్తున్నారు. రోడ్డు పక్కనే వాహనాన్ని ఆపి, వాహనంలో ఉన్నతాధికారి ఆశీనులై ఉండగా అసిస్టెంట్లు రోడ్డుపై వెళ్లే వాహనాలకు టార్చిలైట్ వేసి అపుతున్నారు. కారులో కూర్చున్న ఉన్నతాధికారి వద్దకు రవాణాదారులను తీసుకెళ్లగా, ఉన్నతాధికారి ఏదో ఒక కొర్రీ చూపి బెదిరించడం పరిపాటిగా మార్చుకున్నాడు. తదనంతరం తన చేతికి మట్టి అంటకుంటా మద్యవర్తుల ద్వారా అందినకాడికి అవినీతి సొమ్ముకు పాల్పడుతున్నారు. కొత్తగా వాహనాలు కొనుగోలు చేసేటప్పుడు మోటర్ సైకిల్ నుంచి భారీ వాహనాల వరకు ఆయా షోరూం డీలర్లే ప్రభుత్వానికి ఫీజు రూపేణా చెల్లిస్తుంటారు. ఆర్డీఏ కార్యాలయంలో ఆయా కేటగిరీలకు చెందిన వాహనాలు రిజిస్ట్రేషన్‌కు సమయంలో వాహనాల ఛాయిస్ నెంబర్లు, వెహికల్ ఫిట్నెస్ ఇతర సాంకేతిక అంశాలను పరిశీలించి ఆమోదించాలి. కానీ షోరూంలో రశీదు చెల్లించారే కానీ ఇక్కడ మాముళ్ల రసీదును చెల్లించాలని ముక్కుపిండి వసూలు చేస్తున్నారు.

**డిటీఓ స్థాయిలో కార్యాలయంలో రిజిస్ట్రేషన్ల పేరుతో అదనపు వసూళ్ల....**

1. మోటర్ క్యాబ్‌కు రూ.1100
2. టూ వీలర్ లెట్ రిజిస్ట్రేషన్ కింద రూ.1100
3. టిప్పర్ రిజిస్ట్రేషన్‌కు రూ.2200
4. అగ్రికల్చర్ ట్రాక్టర్ రిజిస్ట్రేషన్‌కు వచ్చిన ఓనర్ ల్యాండ్ లేకుండా రూ.1100

రూల్ ప్రకారం దీనికి 5ఎకరాల వ్యవసాయ భూమి చూపించాలి. ఇవేమి లేకుండా సంతకం చేసేస్తారు.

5. జేసిబి రిజిస్ట్రేషన్‌కు రూ.2200
6. ఇతర రాష్ట్రాల నుంచి ఖమ్మంకు ఓనర్ షిప్ మార్చుకోవడానికి ఒక్కో వాహనానికి రూ.10వేలు ముట్టజెప్పాలి.

ఇలాంటి వాహనాలు నెలకు 30పైళ్లపై అనుమతి ఇచ్చేస్తారని విమర్శలు ఉన్నాయి.

7. స్కూల్ బస్‌ల రిజిస్ట్రేషన్‌కు రూ.3300
8. వ్యవసాయ పరంగా రైతులు కొనుగోలు చేసే హార్వెస్టర్ల రిజిస్ట్రేషన్‌కు రూ.3300
9. గత ప్రభుత్వం దళితబంధు క్రింద షెడ్యూల్డ్ కులాలకు అందజేసిన వాహనాల లెట్ రిజిస్ట్రేషన్ కింద రూ.2200

**– ఎంవీఐ లెవెల్‌లో అమ్యామ్యాలు –**

1. వాహనదారుడు డ్రైవింగ్ చేస్తే లైసెన్స్ జారి చేయడానికి రూ.700
2. డ్రైవింగ్ చేయకుండా లైసెన్స్ జారిచేస్తే రూ.1200
3. హైవీ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్‌కు వాహనదారుడు డ్రైవింగ్ చేస్తే రూ.1000
4. డ్రైవింగ్ రాకపోతే వేయితో పాటు మరో వెయ్యి అదనంగా చెల్లించాలి
5. 12 చక్రాలు, 16చక్రాల లారీ ఫిట్నెస్‌లకు ఒక్కోదానికి 2200

చివరకు లెర్నింగ్ లైసెన్స్‌లు జారీ చేయడానికి కూడా అమ్యామ్యాలు లేనిది పనిచేయడం లేదంటే రవాణాశాఖలో ఎంతగా అవినీతి రాజ్యమేలుతోందో అర్థం చేసుకోవచ్చు.

# పత్రికల్లో వార్తలు రాకుండా చూడండి

(మొదటి పేజీ తరువాయి..)

**పత్రికల్లో వార్తలు రాకుండా మేనేజ్ చేయండి**

పైన ప్రస్తావించిన "ఈస్టిండియా కంపెనీ మాదిరి తయారైన ఓ కార్పొరేట్ మిన్నాగు" మన వైయుక్తిక ప్రయోజనాలను గడచిన రెండు దశాబ్దాలుగా హరిస్తూనే ఉన్నదనే ఆరోపణలు రోజూ వినిపిస్తూనే ఉన్నాయి. ఈసందర్భంగా కొందరు ప్రముఖులు చేస్తున్న వ్యాఖ్యలు ఆందోళన కలిగిస్తున్నాయి. సామూహిక ప్రయోజనాలను అందించాల్సిన ప్రజాహిత సంస్థకు "ఆ మిన్నాగు" ఈరోజున ప్రదాన పోటీదారుగా తయారయిందని, అలాంటి వారితో ఈ సంస్థ అన్నింట్లో చెట్టపట్టాల్ వేసుకుని తిరుగుతూ., వారికే అన్నీ సమకూరుస్తూ నెత్తినెక్కించుకుంటే ఇక ప్రజాహితం ఎలా వర్థిల్లుతుందని, కేవలం వ్యక్తిగత కార్పొరేట్ ప్రయోజనాలే మిగులుతాయి తప్ప" అంటూ ఆ పెద్దలు పెదవి విరిచారు. నిజమే దీన్ని "సమాజానికి అన్నంపెట్టే ప్రతి ఒక్కరూ ఖండించాలి". ఇదే సందర్భంలో ఈ మిన్నాగు వల్ల అంతా కీడే జరుగుతున్నదనే బాధ వ్యక్తమవుతున్నది. ప్రజాహిత విభాగాల్లోని అన్ని పనులనూ వీళ్ళే చేజిక్కించుకుని భవిష్యత్తుని అంధకారం చేస్తున్నారంటూ ఆరోపణలు మిన్నంటుతున్నాయి. ఆ వివరాలన్నీ సమూలంగా బయటకు రానున్నాయి. ప్రతీదాంట్లో వీరి జోక్యం ఈ మధ్యన మితిమీరిపోవడంతో అనేక పత్రికలు దీనిపై గగ్గోలు పెడుతున్నాయి. తాజా పర్యవసానాలతో రాజధాని పెద్దలు కొందరు రంగంలోకి దిగారు. ముందుగా వార్తలు రాసే విలేకర్లను బెదిరించే ప్రయత్నం చేశారు. ఈ పప్పులుడకవని తెలుసుకున్నాక ప్లేటు ఫిరాయించేశారు. "మీకెం కావాలో చెప్పండి పురమాయిస్తాం-ఆ మిన్నాగు పేరుని మాత్రం పదే పదే రాయకండి" అంటూ ఆర్నొక్కరాగాన్ని అత్యంత మంద్రస్థాయిలో అందుకున్నట్లు తెలుస్తున్నది. మిన్నాగు అక్రమాల చిట్టా అంతా వెలుగులోకి వచ్చేందుకు ఇంకెంతో సమయం లేదంటూ సామూహిక ప్రయోజనాలను ఆశించే వారు చెబుతున్నారు.

**అమాత్యుణ్ణి తెరమీదకు తెస్తున్నారెందుకు ?**


రాష్ట్రానికి చెందిన ఓ అమాత్యుణ్ణి "ఈమిన్నాగు" తెరమీదకు తేవడంలో ఆంతర్యమేంటో ఎవరికీ అర్థం కావట్లేదు. తమ అక్రమాలను కప్పిపుచ్చుకోడానికి పాత ప్రభుత్వ పెద్దల ఇశ్రయం కోరాడనే వాదన వినిపిస్తున్నది. ఈ నిందలపై వారి అభిమానగణం నిరసనవ్యక్తం చేస్తున్న ప్రస్తుత తరుణంలో ఇంకో బలమైన వాదన కూడా ముందుకొస్తున్నది. ఈ విషనాగు ఇంతగా బరితెగిస్తుంటే., సాక్షాత్తూ అధికారంలో ఉన్నవారికే సవాల్ విసురుతుంటే సర్కార్ మీనమేషాలు ఎందుకు లెక్కిస్తున్నదనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వం కన్నా కార్పొరేటే గొప్పవాడా ఏంటి ? వాళ్ళ అక్రమాలన్నీ ప్రత్యక్షంగా కనిపిస్తున్నప్పుడు అర్జంట్‌గా చర్యలు ఎందుకు తీసుకోవట్లేదు ? రోమ్ తగలబడుతుంటే ఫిడేలు వాయించుకుంటూ కూర్చున్న నీరో చక్రవర్తి గుర్తుకొస్తున్నాడా ?అనే ప్రశ్నలకు జవాబులు బయటకు రావాలని అందరూ ఆశిస్తున్నారు. ఈ ఆసక్తికర అంశాలపై ప్రభాతవార్త మరిన్ని కథనాలను వెల్లడించడం జరుగుతుంది.

# నిషేధిత ఫోనోకార్పస్ చెట్లు తొలగింపు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే నిషేధిత ఫోనోకార్పస్ చెట్లను ఈ నెలఖరిలోగా తొలగించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్ ఆదేశాలతో దుమ్ముగూడెం మండలంలోని పలు గ్రామాల వద్ద ఆ చెట్లను మండల పరిషత్ అధికారులు శనివారం తొలగించారు. ఫోనోకార్పస్ చెట్ల వలన ప్రజలకు హాని కలుగుతుందని, పలువురు పర్యావరణ వేత్తలు ప్రభుత్వ దృష్టికి తీసుకుని వెళ్ళడంతో అదికారులు ఈ చర్యలను చేపట్టారు. గతంలో హరితహారం పేరుతో రహదారికి ఇరువైపులా ఫోనోకార్పస్ మొక్కలను అధికారులు నాటించారు.

**–చెట్లను తొలగించడం అభినందనీయం**

నిషేధిత ఫోనోకార్పస్ చెట్లను జిల్లా కలెక్టర్ ఆదేశాలతో మండల అధికారులు తొలగించడం అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ నాయకుడు కనుబుద్ది దేవా ఒక ప్రకటనలో అభినందించారు. ప్రజారోగ్యానికి హానీ కలిగించే ఆ చెట్లను తొలగించాలని గతంలో మండల అధికారులకు వినతిపత్రాలు సమర్పించామని ఆయన గుర్తు చేశారు.





# మధ్యాహ్న భోజనం నాణ్యతతో పిల్లలకు అందించాలి

## అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్

ఖమ్మం,ఆగస్టు 24, ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యతగా పిల్లలకు అందించాలని అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్ అన్నారు. శనివారం అదనపు కలెక్టర్, కలెక్టరేట్ కాన్ఫరెన్స హాల్లో జిల్లాస్థాయి విజిలెన్స్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో చౌక ధరల షాపులకు సంబంధించి రేషన్‌బియ్యం పంపిణీ ప్రభుత్వ వసతి గృహాలకు అంగన్‌వాడీలకు ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న బోజనానికి సన్నబియ్యం పంపిణీ విషయమై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ సన్నబియ్యం నాణ్యత విషయంలో అధికారులు పరిశీలన చేయాలన్నారు. బియ్యం భద్రపర్చడం, ఎంఎల్‌ఎస్ పాయింట్ నుండి వసతి గృహాలకు చేరవేయడంపై సూచనలు చేశారు. పాయింట్ నుండి వసతి గృహాలకు చేరవేయడంపై సూచనలు చేశారు. చౌక ధరల షాపుల డీలర్లు సమయపాలన పాటించాలని, షాపు నందు స్టాక్ బోర్డు, స్టాక్ రిజిస్ట్రర్, డీలర్ యొక్క లైసెన్స్ ప్రదర్శించాలని ఆయన తెలిపారు. ప్రతి మూడు నెలలకు జిల్లా స్థాయి విజిలెన్స్ సమావేశం చేపట్టి ఆదేశాల అమలుపై సమీక్ష చేయనున్నట్లు అతిక్రమించి వారిపై చర్యలు చేపట్టనున్నట్లు ఆయన అన్నారు. అనంతరం జిల్లాలోని ఎల్పిజి గ్యాస్ ఏజెన్సీలతో సమావేశం చేపట్టి, వినియోగదారులకు ఆన్‌లైన్ గ్యాస్ బుకింగ్ చేసుకున్న వెంటనే పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరనే తీసుకోవాలని అధికంగా వసూలు చేయకూడదని అన్నారు. అనంతరం పెట్రోల్ బంకు యజమానులు, కంపెనీల సేల్స్ అధికారులతో వినియోగదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై చర్చించారు. ప్రతిబంకు ప్రభుత్వ నిబంధనలు ప్రకారం తప్పనిసరిగా బిఫారం లైసెన్సు కలిగి యుండి లీగల్ మెట్రాలజీ వారి అనుమతి పత్రం ఎక్స్‌ప్లోజివ్ లైసెన్సు అనుమతి పత్రాలు కలిగి ఉండాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. స్టాక్ బోర్డు, నేమ్‌బోర్డు, సేల్స్ అధికారి సెల్ నెంబర్, నో స్మోకింగ్ బోర్డు ప్రదర్శించాలన్నారు. ప్రతి బంకులో మరుగుదోడ్లు, వినియోగదారులకు ఉపయోగపడేలా శుభ్రంగా ఉంచాలన్నారు. ఉచితంగా గాలి మిషన్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి చందన్‌కుమార్, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా సంక్షేమ అధికారి కె.రాంగోపాల్‌రెడ్డి, కమిటీ సభ్యులు బానోత్ ప్రమీల, ఆవుల శిరీష, సంబంధిత షాపుల సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో వివాహిత మృతి

## - వైద్యం వికటించిందని బంధువుల ఆందోళన

పెనుబల్లి, ఆగస్టు 13, ప్రభాతవార్త: పెనుబల్లి మండలం లంకపల్లి గ్రామానికి చెందిన ఓ వివాహిత స్త్రీ మంగళవారం ఉదయం మృతిచెందింది. గ్రామానికి చెందిన రాయల లక్ష్మి (35) గత వారం రోజులుగా జ్వరంతో బాధపడుతోంది. ఈ నేపథ్యంలో గ్రామంలోని ఓ ఆర్‌ఎంపి వైద్యుని వద్దకు చికిత్స నిమిత్తం వెళ్ళగా వైద్యం నిర్వహించారు. జ్వరం తీవ్రం అయి అనారోగ్యానికి గురికావడంతో సోమ వారం సాయంత్రం ఖమ్మం ఆసుపత్రికి తరలించగా ఆరోగ్యం క్షీణించి లక్ష్మి మృతిచెందింది. దీంతో మృతురాలి బంధువులు ఆర్‌ఎంపి వైద్యుడు నిర్లక్ష్య ంగా వైద్యం అందించారని, మోతాదుకు మించిన ఇంజెక్షన్లు ఇచ్చారని ఆరోపిస్తూ గ్రామంలో ఆందోళనకు దిగారు. స్థానిక పెద్ద మనుషులు సర్ది చెప్ప డంతో ఆందోళన కార్యక్రమం విరమించారు. మృతురాలికి భర్త, ఇద్దరు పిల్ల లు ఉన్నారు. ఆర్‌ఎంపి వైద్యుని నిర్లక్ష్యం మూలంగానే మృతిచెందినట్లు బంధువులు, భర్త తెలిపారు. దీంతో గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి.

# విద్యుత్‌షాక్‌కు గురై యువకుడి మృతి

పెనుబల్లి, ఆగస్టు 24, ప్రభాతవార్త: పెనుబల్లి మండలం, లంకపల్లి గ్రామంలో శనివారం సాయంత్రం విద్యుత్‌షాక్‌కు గురై యువకుడు మృతి చెందాడు. గ్రామానికి చెందిన కొర్రా సంజీవ్ గాంధి (33) ఇంట్లో విద్యుత్ వైర్లు తగలటంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడికి భార్య ఉంది. చేతికొచ్చిన కుమారుడు మృతిచెందడంతో కుటుంబీకులు, బంధువులు బోరున విలపించారు. లంకపల్లి గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.



# గిరిజనులు అభివృద్ధి చెందడమే ప్రభుత్వం ధ్యేయం

-అన్ని పథకాలకు 100 శాతం సబ్సీడీ అందిస్తాం
- ట్రైకార్ చైర్మన్ తేజావత్ బెల్లయ్యనాయక్
-గిరిజన మహిళలకు స్వశక్తితో ఎదిగేలా చర్యలు తీసుకోవాలి
-ఎమ్మెల్యేలు డా.తెల్లం వెంకట్రావు, పాయం వెంకటేశ్వర్లు
-గిరిజన రైతుల సంక్షేమానికి రూ.103కోట్ల ప్రతిపాదనలను ప్రభుత్వానికి సమర్పించాం
-ట్రైకార్ జీఎం శంకర్‌రావు
-ఐటిడిప ద్వారా అందించే ప్రతి పథకం అర్హులకు అందేలా కృషి చేస్తున్నాం
-ఐటిడిప ప్రాజెక్టు అధికారి బీ.రాహుల్



భద్రాచలం, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రంలో 35 తెగలు ఉన్న గిరిజనుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ పూర్తిస్థాయిలో వారిని అభివృద్ధి దిశగా తీసుకెళ్ళడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్ అన్నారు. శనివారం ఐటిడిఏలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. ట్రైకార్ పథకం ద్వారా గిరిజనులకు వివిధ రకాల చిన్న తరహా పరిశ్రమలు స్థాపించి జీవనోపాధి కల్పించడానికి రూ.426 కోట్లు కేటాయించడం జరిగిందని, రూ.411 కోట్లు విడుదల అయ్యాయని, 100 శాతం సబ్సీడీతో మారుమూల ప్రాంత గిరిజనులకు లబ్ధి చేకూర్చే విధంగా ప్రణాళికల రూపొందిస్తామని, ఇప్పుడు ప్రస్తుతం అందించే పథకాలేక కాక కొత్త పథకాలు రూపొందిస్తామని అన్నారు. త్వరలో ఒక కమిటీని ఏర్పాటు చేసి గిరిజనుల సంక్షేమం కొరకు తీసుకోవాల్సిన మౌలిక వసతుల గురించి చర్చించి సీఎం దృష్టికి తీసుకుని పోతామని, ప్రభుత్వం ద్వారా అనుమతులు రాగానే తప్పనిసరిగా గిరిజనులకు చెందాల్సిన అన్ని పథకాలు 100 శాతం సబ్సీడీతో అందిస్తామని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ ... ఆదివాసీ గిరిజన కుటుంబాల అభివృద్ధి కొరకు ముఖ్యంగా మహిళలకు సెల్ఫ్‌ఎంప్లాయిమెంట్ ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించి వారి జీవనోపాధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రస్తుతం గిరిజనులలో దాగిఉన్న నైపుణ్యాలను వెలికి తీయడానికి అలాగే వారి సంస్కృతి, సాంప్రదాయాల ప్రకారం తయారు చేసే కోయ కళాకృతులు, నాయక పోడు కళాకృతులు, జీవత్వాన్ని ఉట్టిపడేలా తయారు చేస్తున్నారని, అలాగే మహిళలు తయారు చేస్తున్న సబ్బులు, షాంపూలు, నాప్కిన్‌లు, వివిధ రకాల గిరిజన వంటకాలకు సంబంధించిన ఆహార పదార్థాలను మార్కెటింగ్ చేసుకోవడానికి ప్రభుత్వం తరుపున వెసులుబాటు కల్పించి మహిళల సంక్షేమానికి తోడ్పాటు అందిస్తామని, అందుకు టిడిప అధికారులు అటువంటి వారిని గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. అదేవిధంగా పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ .. ట్రైకార్ ద్వారా ప్రవేశపెట్టే పథకాలు లబ్ధిదారులకు అందే విదంగా చూడాలని, ఆదివాసీ గిరిజన కుటుంబాల జీవన విధానాలు బాగుపడాలంటే తప్పనిసరిగా గిరివికాసం ద్వారా కిరాణా షాపులు కూరగాయల వ్యాపారం, ఫ్యాన్సీ, స్టోర్లు ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసుకుని గిరిజనులు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ట్రైకార్ ద్వారా గిరిజన రైతులకు బోరుమోటార్, కరెంటు అందించాలని, ట్రైకార్ నిధులు వృధా కాకుండా ప్రతి గిరిజన కుటుంబం సద్వినియోగం చేసుకునేలా ప్రాజెక్టు అధికారి తప్పనిసరిగా దృష్టి పెట్టాలని, అలాగే స్కిల్‌డెవెలప్‌మెంట్ ద్వారా ఇచ్చే శిక్షణలు, నిరుద్యోగ గిరిజన యువతి యువకులకు ఐటీసీ బీటీపీఎస్ కంపెనీలలో ఉద్యోగాలు వచ్చేలా చూడాలని, ఆర్వోఎఫ్ఆర్ ద్వారా గిరిజన రైతలకు అందించిన పోడు పట్టా ఉన్న రైతులకు తప్పనిసరిగా ట్రైకార్ ద్వారా త్రిఫేజ్ కరెంటు ఇచ్చే విధంగా అధికారులు గిరిజన గ్రామాలలో సర్వే చేసి కరెంటు సౌకర్యం కల్పించాలని అన్నారు. అనంతరం ట్రైకార్ జీఎం శంకర్‌రావు మాట్లాడుతూ .. గిరిజనులకు అందిస్తున్న పథకాలను వివరించారు. ప్రస్తుతం ఇక్కడ నడుస్తున్న ఎంఎస్ఎంఈ యూనిట్ ద్వారా మహిళలు తయారు చేస్తున్న సబ్బులు, షాంపూలు, జీసీసీ ద్వారా ఆశ్రమం పాఠశాల వసతి గృహాలకు సప్లై చేస్తున్నారని వాటిని పెద్ద ఎత్తున మార్కెటింగ్ చేయడానికి ప్రణాళిక రూపొందించాలని అన్నారు. గిరిజన గ్రామాలలో పాడి పశువుల పెంపకం ఎక్కువగా ఉంటుందని, వాటి ద్వారా వచ్చే వ్యర్థాలతో సేంద్రియ ఎరువుల తయారీ కేంద్రం ఏర్పాటు చేసుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించి యూనిట్లు తయారు చేసుకునే విధంగా చూడాలని అన్నారు. గిరిజన రైతుల సంక్షేమానికి మంచి పంటలు పండించుకుని ఉపాధి పొందడానికి రూ.103 కోట్లు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని, నిధులు రాగానే కొత్తగా ప్రవేశపెటేట పథకాలు, చిన్న తరహా పరిశ్రమలు పెట్టుకుని ఆర్థికంగా లబ్ధి పొందడానికి గిరిజన గ్రామాలలో సర్వే చేసి గిరిజనులకు అందించడం జరుగుతుందని అన్నారు. వైటీసీ ద్వారా ఉపాధి అవకాశాలు పొందడానికి వచ్చే శిక్షణలో 365 రోజులు స్కిల్ డెవెలప్‌మెంట్ శిక్షణ ఇచ్చేలా క్యాలెండర్ రూపొందించాలన్నారు.

చివరగా ఐటిడిప ప్రాజెక్టు అధికారి బీ.రాహుల్ మాట్లాడుతూ .. ఐటిడిప ద్వారా ప్రవేశపెట్టే అభివృద్ధి సంక్షేమ పథకాలు తప్పనిసరిగా నిరుపేద గిరిజనులకే అందించడానికి కృషి చేస్తామని, చైర్మన్, ఎమ్మెల్యేల సూచనల మేరకు గిరివికాసం, ఎమ్మెస్ఎంఈట్రైకార్ యూనిట్లకు సంబంధించి పెండింగ్‌లో ఉన్నవి తప్పనిసరిగా గ్రౌండ్ అయ్యేలా చూస్తామని, గిరిజన రైతులకు కరెండు పంటలు పండించుకోవడానికి గిరి వికాసం ద్వారా బోరు కరెంటు మోటారు అందించడానికి ప్రణాళిక రూపొందిస్తామని, సొంతంగా యూనిట్లు పెట్టుకుని ఉపాధి పొందుతున్న మహిళల కొరకు హార్థిక వెసులుబాటు కల్పిస్తామని, సహజంగా గిరిన గ్రామాలలో దొరికే ఇప్పపువ్వు వృధాకాకుండా ఇప్పపువ్వు సంబంధించిన నూనె తీసే యంత్రంపై నిరుద్యోగ గిరిజన యువతి, యువకులకు అవగాహన కల్పించి చిన్న తరహా పరిశ్రమ పెట్టుకునేలా ప్రణాళికలు రూపొందిస్తామని అన్నారు. నిరుద్యోగ యువతి, యువకులకు స్కిల్ డెవెలప్‌మెంట్ ద్వారా నైపుణ్యాలలో శిక్షణ ఇప్పించి తప్పనిసరిగా వారికి ఉద్యోగ అవకాశాల కల్పిస్తామని, ప్రతి గిరిజన కుటుంబానికి ఆర్థిక వెసులుబాటు కల్పించే విధంగా యూనిట్ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని అన్నారు. ట్రైకార్ స్కిల్ డెవెలప్‌మెంట్ ఐటిడిప సంక్షేమ పథకాల అమలు గురించిపవర్ ప్రజెంటేషన్ ద్వారా చైర్మన్ సభ్యులకు వివరించారు. అనంతరం ఎంఎస్ఎం ట్రైకార్ ద్వారా లబ్ధి పొందిన గిరిజన యువతి, యువకుల ద్వారా వారి పరిశ్రమకు సంబంధించిన వారిలోని మనోభావాలను వారి ద్వారాతెలుసుకున్నారు. వైటీసీ ద్వారా కంప్యూటర్ శిక్షణ పొందిన గిరిజన యువతి, యువకులకు అర్హత పత్రాలు అందించారు. అనంతరం ట్రైకార్ చైర్మన్, జీఎం అడిషనల్ మేనేజర్, శాసనసభ్యుడులకు మెమోంటోలు అందంఇచి సన్మానించారు. అనంతరం నాప్కిన్ తయారీ కేంద్రం, న్యూట్రిషన్ ఫుడ్ తయారు చేసే కేంద్రం, ఎంఎస్ఎంఈ యూనిట్ ద్వారా సబ్బులు, షాంపులు తయారు చేసే కేంద్రాన్ని సందర్శించారు. ఈకార్యక్రమంలో ట్రైకార్ అడిషన్ మేనేజర్ లక్ష్మీప్రసాద్, ఏపీవో డేవిడ్‌రాజ్, డిడిట్రైబల్ వెల్ఫేర్ అధికారిని విజయలక్ష్మి, డీఎం జీసీసీ దావీదు, ఏపీవో పవర్ మునీర్‌పాషా, ఉద్యానవనాధికారి ఉదయ్‌కుమార్, మేనేజర్ ఆదినారాయణ, జేడీఎం హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి క్విజ్ పోటీల్లో న్యూవిజన్‌కు ప్రథమ స్థానం

ఖమ్మం విద్యావిభాగం, ఆగస్టు 24, ప్రభాతవార్త:

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు విద్యార్థుల్లో దాగి ఉన్న సాధారణ జ్ఞానాన్ని వెలికితీయుటకు తెలంగాణ రాష్ట్రంలోని 30 జిల్లాల పరిధిలో నిర్వహించిన యూ జీనియస్ జాతీయ స్థాయి క్విజ్ పోటీలలో నగరంలోని న్యూ విజన్ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నట్లు ప్రిన్సిపల్ యండి.అబాద్ అలీ తెలిపారు. శుక్రవారం వరంగల్ నగరంలో నిర్వహించిన యూ జీనియస్ క్విజ్ పోటీలకు రాష్ట్రంలోని 30 జిల్లాల నుండి 350కి పైగా పాఠశాలలు పాల్గొనగా ఖమ్మంనగరంలోని న్యూ విజన్ పాఠశాల 9వ తరగతి విద్యార్థులు యండి.అయాన్ అజాం ఉజ్వల కృష్ణ ఉత్తమ ప్రతిభ కనబరిచి రీజినల్ స్థాయిలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకోన్నట్లు తెలిపారు. మూడేళ్ల నుండి నిర్వహిస్తున్న యూ జీనియస్ జాతీయ స్థాయి క్విజ్ పోటీలలో



ప్రథమ బహుమతి పొందిన న్యూ విజన్ చిన్నారులు నవంబర్ నెలలో విశాఖపట్నంలో జరుగు సెమీఫైనల్‌కి అర్హత పొందినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విజేతలను న్యూవిజన్ విద్యాసంస్థల చైర్మన్ సిహెచ్.జి.కే.ప్రసాద్, డైరెక్టర్ గోపిచంద్, అకాడమిక్ డైరెక్టర్ సిహెచ్ కార్తీక్, యూనియన్ బ్యాంక్ ఖమ్మం రీజినల్ డిప్యూటీ మేనేజర్ హనుమంత రెడ్డి, ప్రినిపాల్ యండి అబాద్ అలీ, జెవి మైకేల్ ఉపాధ్యాయులు శివాజీ, ఖాదర్ అభినందించారు.

## నేరాలు-దారుణాలు



## సర్వజ్ఞ పాఠశాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

ఖమ్మం విద్యావిభాగం, ఆగస్టు 24, ప్రభాతవార్త:



స్థానిక వీడియోస్ కాలనీలో గల సర్వజ్ఞ పాఠశాలలో కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్స్ ఆర్.వి.నాగేంద్రకుమార్, నీలిమ గార్లు విద్యార్థులకు కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలియజేశారు. డైరెక్టర్ నీలిమ మాట్లాడుతూ కృష్ణుడు యొక్క పుట్టినరోజు సందర్భంగా ఈ వేడుకలను జరుపుకుంటామని కృష్ణాష్టమి ప్రాముఖ్యతను తెలియజేశారు. హిందూ ఇతిహాసాలతో శ్రీ మహ విష్ణువు ఎనిమిదవ అవతారం అని శ్రీకృష్ణుడి జన్మదినమును జన్మాష్టమి లేదా గోకులాష్టమి అని పిలుస్తారని తెలియజేశారు. కృష్ణాష్టమి నాడు భక్తులు పగలంతా ఉపవాసం ఉండి సాయంత్రం శ్రీకృష్ణుని పూజిస్తారని, శ్రావణ మాసంలో లభించే పళ్లు, అటుకులు, బెల్లం కలిపిన వెన్న, పెరుగు, మీగడ స్వామికి నైవేద్యంగా పెడతారని తెలిపారు. ద్వాపర యుగంలో జన్మించిన కృష్ణుడు నేటి కలియుగానికి ఆదర్శంగా నిలుస్తాడని అందుకే ఆయనను అందరూ తమ ఇష్టదైవంగా కొలుస్తారని తెలిపారు. ఇంట్లో చిన్నపిల్లలు ఉంటే వారిని చిన్ని కృష్ణుడితో పోలుస్తారని, బాగా అల్లరి చేసే పిల్లలను చిన్ని కృష్ణుడు, అల్లరి కృష్ణుడు అని పిలుస్తారని తెలిపారు. ఈపండుగ పిల్లలదే అని సందడంతా వారిదేనని చెప్పారు. పంచ కట్టుకొని కొప్పులో నెమలి కొంచెం, కొంచెం మెడలో ముత్యాల హారాలు వేసుకొని అచ్చంగా చిన్నికృష్ణుడిలా తయారవుతారని తెలిపారు. చిన్నపిల్లలతో కృష్ణుడు గోపికల వస్త్రాదారణలో ఉట్టికొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

## కృష్ణం వందే జగద్గురుమ్

### త్రివేణిలో కృష్ణాష్టమి వేడుకలు

ఖమ్మం విద్యావిభాగం, ఆగస్టు 24, ప్రభాతవార్త:





కృష్ణాష్టమి సందర్భంగా త్రివేణి పాఠశాలలో ఘనంగా వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ వేడుకల్లో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్రచౌదరి పాల్గొని శ్రీకృష్ణుని మూర్తికి పుష్పాంజలి ఘటించి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిత్రాణాయ సాధునం వినాశాయ దుష్కృతాం ధర్మ సంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే అన్న శ్రీకృష్ణుని గీతా వాక్యాలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్, కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, పాఠశాల సిఆర్‌ఓ మురళీకృష్ణ, వైస్ ప్రిన్సిపల్స్ స్వప్న, ముస్తఫా, శ్రీదేవి, ఆశోక్, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# ప్రతి గిరిజన కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకోవాలి

**-ట్రైకార్ ఛైర్మన్ తేజావత్ బెల్లయ్యనాయక్**

భద్రాచలం, (ప్రభాతవార్త) :

ఆదివాసీ గిరిజన గ్రామాలలో నివసిస్తున్న నిరుపేదలైన ఆదివాసీ గిరిజన కుటుంబాలకు వారి గ్రామంలో లభ్యమయ్యే వనరులకు సంబంధించిన సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమలు నెలకొల్పితే ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి దిశగా అడుగులు వేసి జీవనోపాధి కల్పించుకునే అవకాశం ఉంటుందని తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ ట్రైబ్స్ కోపరేటివ్ ఫైనాన్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ట్రైకార్ చైర్మన్ తేజావత్ బెల్లయ్యనాయక్ అన్నారు. శనివారం ఐటీడీఏ సమావేశ మందిరంలో గిరిజన సంక్షేమ కొరకు ప్రవేశపెడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు నిరుపేదలైన గిరిజనులకే చెందే విధంగా సంబంధిత యూనిట్ అధికారులు కృషి చేయాలని అన్నారు. ముఖ్యంగా గిరిజనులకు




వారి గ్రామాలలో వనరులను బట్టి గిరిజన ప్రజలకు ఉపయోగపడే యూనిట్లు నెలకొల్పడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు. ప్రస్తుతం ఎంఎస్ఎంఈ యూనిట్ల ద్వారా మహిళలు తయారు చేస్తున్న సబ్బులు, షాంపూలు చాలానాణ్యతగా ఉన్నాయని, వీటిని దేశంలో పెద్ద స్థాయిలో మార్కెటింగ్ జరిగేలా ప్రయత్నిస్తానని అన్నారు. ట్రైకార్ గిరిజన రైతులకు కరెంటుమోటారు 100 శాతం సబ్సిడీతో అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, అందుకు యూనిట్ అధికారులు ప్రతి గ్రామంలో సోషల్ ఆర్గనైజర్ ద్వారా రైతులకు ఆదివాసీ మహిళలకు చేయూత అందించడానికి సర్వే చేసి వారికి కావాల్సిన యూనిట్లు అందజేసి గిరిజ మహిళలు, రైతులు లబ్ది పొందేలా చూడాలని, వైటీసీ ద్వారా నిరుద్యోగ గిరిజన యువత, యువకులకు వివిధ కోర్సులలో నైపుణ్యాల శిక్షణ అదించ వారు తప్పనిసరిగా ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో ఉపాధి పొందేలా చూడాలని అన్నారు. నిరుద్యోగులైన గిరిజన యువతి, యువకులకు ట్రైకార్ ద్వారా జీవనోపాధి కల్పించుకోవడానికి నిధులు విడుదల చేశామని, కానీ కొన్ని ఐటీడీఏలలో బ్యాంకు లింకేజీ ద్వారా లబ్ధిదారుల ఎంపికలో జాప్యం జరుగుతుందని వాటిని వెంటనే గ్రౌండింగ్ చేయాలని అన్నారు.

## సెయింట్ పాల్స్ పాఠశాలలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

భద్రాచలంకల్చరల్, (ప్రభాతవార్త) :



పట్టణంలోని సెయింట్ పాల్స్ పాఠశాల ఆవణంలో శ్రీకృష్ణ అష్టమి సంబురాలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో కనులవిందుగా పండుగ వాతావరణాన్ని ప్రదర్శించారు. ఈ ఉత్సవ సంబురాల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డా.కే.రాధమంజరి, ప్రిన్సిపల్ కే.అబ్రహం, డైరెక్టర్ ఎస్.రాజేష్ మాట్లాడుతూ .. శ్రీకృష్ణాష్టమి యావత్ దేశమంతా ఘనంగా జరిగినటువంటి వేడుక ప్రాముఖ్యతను, విశిష్టతను విద్యార్థులకు తెలియజేస్తూ వివిధ వేషధారణలో ఉన్న విద్యార్థులను ఆటపాటలతో ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొనేందుకు గాను అభినందించి ఆశీర్వదించారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులకు, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## విద్యార్థులకు చట్టాలపై అవగాహన

**-అవగాహన కల్పించిన న్యాయమూర్తి ఎం.వెంకటేశ్వర్లు**

భద్రాచలంక్రైం, (ప్రభాతవార్త) :



ప్రభుత్వ గిరిజన గురుకుల బాలికల కళాశాల నందు శనివారం స్థానిక జ్యుడిషియల్ మేజిస్ట్రేట్, చైర్మన్గా ఎం.వెంకటేశ్వర్లు పాల్గొని న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ .. ర్యాగింగ్, ప్రాథమిక హక్కులు, విధులు, ట్రాఫిక్ నిబంధనలు గురించి అవగాహన కల్పించారు. ఈ సదస్సులో బార్ అసోసియేషన్ రిప్రసెంటేటివ్ పర్సన్ బి.రమేష్, సీనియర్ న్యాయవాదులు అవులూరు సత్యనారాయణ, పేరాల వెంకటేశ్వర్లు, పామరాజు తిరుమలరావు, కొలిచలం నవీన్కుమార్, సాధనపల్లి సతీష్, సంధ్య, పట్టణ సీఐ సంజీవరావు, కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకుడు బాలయోగి, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం హస్టల్ను తనిఖీ చేసి విద్యార్థులకు పోషకాహారం అందించాలని, వైద్యసదుపాయాలు చూడాలని వివరించారు.

## క్రాంతి విద్యాలయంలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

భద్రాచలంకల్చరల్, (ప్రభాతవార్త) :

కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని క్రాంతి విద్యాసంస్థల కరస్పాండెంట్ సమత శ్రీనివాస్ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా హాజరైన క్రాంతి విద్యాసంస్థల డైరెక్టర్ సోమరౌతు శ్రీనివాసరావు పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ వేడుకలలో విద్యార్థులు వివిధ సాంప్రదాయ వేషధారణలో అలరించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన గోకులం వేడుకలలో శ్రీకృష్ణ గోపికల వేషదారులై విద్యార్థులు ఉత్సాహంగా ఉట్టికొట్టు వేడుకను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఐ.హేమశిల్ప, అధ్యాపక, అధ్యాపకేతర బృందంతో పాటు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వంపై బీఆర్ఎస్ పార్టీ దుష్ప్రచారం

**-సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేకనే విమర్శలు**

**-మాజీ జడ్పీటీసీ తెల్లం సీతమ్మ**

దుమ్ముగూడెం, (ప్రభాతవార్త) :



తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు ఒక్కొక్కటి అమలు పరుస్తుంటే అది మింగుడు పడని బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని మాజీ జడ్పీటీసీ తెల్లం సీతమ్మ విమర్శించారు. మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలో ఆ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం మట్టా వెంకటేశ్వరరావు (శివాజీ) అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సంర్భంగా ఆమె మాట్లాడుతూ .. బీఆర్ఎస్ పార్టీకు భవిష్యత్తు ఉండదనే ఉద్దేశ్యంతో కాంగ్రెస్ ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని అన్ని పథకాలను ప్రభుత్వం క్షేత్రస్థాయిలో తీసుకు వెళ్తుంటే అది మింగుడు పడని బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రభుత్వం విమర్శలు గుప్పిస్తున్నామని ఆమె ఎద్దేవా చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక సర్పంచ్ స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవాలని, ఆ పార్టీ సీనియర్ నాయకుడు లంకా శ్రీనివాసరావు కార్యకర్తలు తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని విధంగా తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల రుణమాఫీ చేసిందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కుంజా శ్రీనివాసరావు, తోటమళ్ళ సుధాకర్, పూజారి సూర్యచంద్రరావు, సోడి చంటిబాబు, మాజీ సర్పంచ్లు శివరామకృష్ణ, చిన్నారావు, నాగేంద్రబాబు తెల్లం రామకృష్ణ, మడకం చందు ,మాజీ ఎంపీటీసీలు తెల్లం భీమరాజు, సోడె తిరుపతిరావు నాయకులు తెల్లం హరి, కెల్లా శేఖర్, గడ్డం బాలాజీ, పిలకా వెంకటరమణారెడ్డి, శ్రీధర్,శోభన్బాబు, శ్రీనివాసాచారి, తోట రమేష్, కొమ్ము రంజిత్కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గురుదేవ్ విద్యాలయంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు

చర్ల, (ప్రభాతవార్త) :



ఈ నెల 26న శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని గురుదేవ్ విద్యాలయంలో ముందస్తు వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఎల్కేజీ, యూకేజీ, 1,2వ తరగతి విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపిక వేషధారణలో వచ్చి అందరిని అలరించారు. ఈ వేడుకలలో విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు పాఠశాలకు వచ్చి వేడుకలను తిలకించారు. అనంతరం వేడుకలు నిర్వహించడంలో ప్రతిభ చూపిన విద్యార్థులను, ఉపాధ్యాయులను ప్రధానాచార్యులు హెచ్.జీ.వీ.ప్రసాద్, అకడమిక్ కో.ఆర్డినేటర్లు ఎం.వీ.సుబ్రహ్మణ్యం, జీ.శ్రీనివాస్ అభినందించారు. ప్రతి పండుగ యొక్క విధివిధానం, దాని ఆవశ్యకతను విద్యార్థులకు తెలియజేయడమే ఈ కార్యక్రమ ఉద్దేశ్యం అని తెలియజేశారు.

## షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

**-తెలంగాణ రైతు సంఘం**

చర్ల, (ప్రభాతవార్త) :



రైతులకు వ్యవసాయ రుణాలు మంజూరు చేసేటప్పుడు లేని నిబంధనలు రుణమాఫీలో విధించడం వల్ల 60 శాతం రైతులకు రుణమాఫీ పొందలేని పరిస్థితి ఏర్పడిందని, ఎలాంటి షరతులు లేకుండా బ్యాంకు అప్పు ఉన్న ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు యలమంచి వంశీకృష్ణ డిమాండ్ చేశారు. షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని, రేషన్కార్డు నిబంధనలను తొలగించి, పహణి నకల మీద రుణం తీసుకుని రైతులకు రుణమాఫీ వర్తింపజేయాలని, రూ.2లక్షలపైన అప్పు ఉన్న దానితో సంబంధం లేకుండా ప్రభుత్వం రూ.2లక్షలు రైతు ఖాతాలో జమ చేయాలని, బ్యాంకులో అప్పు ఉన్నప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం తహసిల్దార్ కార్యాలయం వద్ద రైతులు ధర్నా నిర్వహించి తహసిల్దార్ పి.శ్రీనివాస్కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మచ్చ రామారావు, మండల కమిటీ సభ్యుడు కారం నరేష్, దొడ్డి హరినాగవర్మ, మాజీ ఎంపీటీసీ రామారావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పలు సమస్యలపై ఎమ్మెల్యే పాయంకు వినతిపత్రం

**-సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే పాయం**

సారపాక, (ప్రభాతవార్త) :

బూర్గంపహాడ్ మండలం పరిధిలోని సారపాక మేజర్ గ్రామపంచాయతీ సమస్యలపై సీపీఐ పార్టీ తరుపున నాయకులు నియోజకవర్గ శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లుకు శనివారం వినతిపత్రం అందించారు. సారపాక మేజర్ పంచాయతీలో బసవపు క్యాంపు, ఇతర కాలనీల్లో ఇల్లు స్థలాలు, రోడ్లు, డ్రైనేజ్ రేషన్కార్డులు సమస్యలను పరిష్కరించాలని గత పది సంవత్సరాల నుంచి కనీసం రేషన్కార్డులు కూడా ఇవ్వడం లేదని, స్థానిక సీపీఐ నాయకులు ఎమ్మెల్యేకు వివరించారు. తక్షణమే ఎమ్మెల్యే స్పందించి త్వరలోనే రేషన్కార్డులు ఇందిరమ్మ ఇల్లు, మంజూరు అవుతాయని హామీ ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మిగతా సమస్యలు కూడా దశలవారీగా పరిష్కరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు పేరాల శ్రీనివాసరావు, సీపీఐ మండల కార్యదర్శి ముత్యా వెంకటేశ్వరరావు, సాజిద్, ఏఐవైఎఫ్ జహీర్, మాజీ వార్డు సభ్యుడు భీమా వహీద్, ముంతాజ్, రజియాభేగం, తదితరులు పాల్గొన్నారు.



## కార్మికుల వారసులకు కారుణ్య నియామక పత్రాలు అందజేత

రుద్రంపూర్, ఆగస్టు 24 - (ప్రభాతవార్త):
సింగరేణి కొత్తగూడెం ఏరియాలో పనిచేస్తూ మెడికల్ ఇన్‌వాలిడేట్/మరణించిన కార్మికుల అర్హత కలిగిన డిపెండెంట్లకు కారుణ్య నియామకాల కోసం దరఖాస్తు చేసుకున్న కార్మికుల పిల్లలకు శనివారం



ఏరియా జీఎం శాలెంరాజు కారుణ్య నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ... సీఎండీ ఆదేశాల మేరకు 2018 నుంచి కారుణ్య నియామకాలను జరుగుతున్నాయని, ప్రస్తుతం ఈ నెలలో 15 మందికి కారుణ్య నియామక పత్రాలు అందజేయడం జరుగుతుందని అన్నారు. వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఇచ్చిన ఈ అవకాశాన్ని శ్రద్ధగా క్రమశిక్షణతో నాగాలు లేకుండా పనిచేసి సంస్థ అభివృద్ధికి పాటుపడాలని, రానున్న రానున్న కాలంలో విద్యార్థులకు తగిన స్థాయిలో ఉద్యోగాలను పొందాలని ఆకాంక్షించారు. కారుణ్య నియామక ప్రక్రియ ప్రారంభం అయిన నాటి నుంచి ఈరోజు వరకు ఏరియాలో 599 మందికి కారుణ్య నియామక పత్రాలు అందజేయడం జరిగిందన్నారు. కంపెనీలో బదిలీ వర్కర్‌గా నియామకం అయి కంపెనీ నిర్వహించిన అంతర్గత పరీక్షల్లో అర్హత సాధించిన వారు ప్రమోషన్ పొంది వివిధ పోస్టుల్లో పనిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వోటు జీఎం కోటిరెడ్డి, సీనియర్ పీవో మురళి, ఏఐటి యూసీ అసిస్టెంట్ బ్రాంచి సెక్రటరీ గట్టయ్య, అరవిందల్ పాల్గొన్నారు.

## సెయింట్ జోసెఫ్ పాఠశాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

రుద్రంపూర్, ఆగస్టు 24 - (ప్రభాతవార్త):
స్థానిక రుద్రంపూర్ సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాలలో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను నిర్వహించారు. ప్రైమరీ విద్యార్థులు చిన్ని



కృష్ణుడు, గోపికల వేషధారణ వేసి చిన్నారుల అల్లరి చేష్టలు ఎంతగానో అలరించారు. అనం తరం విద్యార్థులతో ఉట్టికొట్టే కార్యక్రమాన్ని కళ్లకు కట్టినట్లుగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ బ్రదర్ రాజశేఖర్‌రెడ్డి పాల్గొని మాట్లా డుతూ... చిన్నారులతో ఇటువంటి కార్యక్రమాలు చేయించడం ద్వారా వారిలో మతసామరస్యాన్ని పెం పొందించవచ్చని అన్నారు. అనం తరం చిన్నారులకు స్వీట్లు పంపిణీ చేశారు. బ్రదర్ జార్జిరెడ్డి, బ్రదర్ అభిలాష్, కేజీ టీచర్లు, పేరెంట్స్ పాల్గొన్నారు.



## గ్రామీణ వైద్యులు ప్రథమ చికిత్సలు మాత్రమే చేయాలి

- జ్వరాలతో బాధపడే వారుప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకోవాలి
- గ్రామీణ వైద్యులు పరిమితికి మించి వైద్యం చేస్తే కఠిన చర్యలు
- డీఎంహెచ్‌వో భాస్కర్‌నాయక్

కొత్తగూడెం, ఆగస్టు 24 - (ప్రభాతవార్త):
గ్రామీణ వైద్యులు పరిమితికి మించి వైద్యం చేస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ దృష్టికి వచ్చిందని, పరిమితికి మించి వైద్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని డీఎంహెచ్‌వో డాక్టర్ భాస్కర్‌నాయక్ హెచ్చరించారు. ప్రథమ చికిత్సలు అందించేందుకు కూడా ప్రభుత్వ అనుమతులు తీసుకోవాలని, అర్హతకు మించి తమ వద్దకు వచ్చే రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించడం, హెవీ ఫ్లూయిడ్స్ ఎక్కించడం చేస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేశారు. సాధారణ జ్వరం అంటూ వస్తే డెంగ్యూ జ్వరం అంటూ కొంతమంది ఆర్‌ఎంపీలు రోగులను దోచుకుంటున్నారని, అలాంటి వారిపై



జిల్లా వైద్య ఆరోగ్యశాఖ విచారణ చేస్తుందని పేర్కొన్నారు. ఇప్పటికే కొన్ని ఆర్‌ఎంపీలు నడిపే ప్రథమ చికిత్స కేంద్రాలను సీజ్ వేయడం జరిగిందని, తమ వద్దకు డెంగ్యూ, మలేరియా లాంటి జ్వరాలతో బాధపడే వారిని ప్రభుత్వ ఆస్పత్రులకు పంపాలని సూచించారు. ప్రజలు డెంగ్యూ, మలేరియా లాంటి జ్వరాలతో బాధపడుతూ ఆర్‌ఎంపీల వద్దకు వెళ్లి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని, ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చి సమయానికి చికిత్స తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## సమస్యల పరిష్కారం కోసం నిరాహారదీక్షకు సిద్ధం

- తొలిదశ తెలంగాణ ఉద్యమకారులు

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 24 - (ప్రభాతవార్త):
తొలిదశ 1982 తెలంగాణ ఉద్యమంలో పాల్గొని అనేక లాఠీ దెబ్బలు తిన్నామని, ఆనాటి ప్రభుత్వానికి వ్యతిరేకంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమాలను చేశామని, ప్రస్తుతం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కేజీఏస్ మాథ్యూస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం కొత్తగూడెం పట్టణం బస్టాండ్ సెంటర్‌లోని టీబీజీకేఎస్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఉద్యమకారులకు ఇంటిస్థలం ఇస్తామని నాయకులు వాగ్దానం చేశారని, ఉద్యమకారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామన్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రభుత్వం ఏర్పడి సుమారు తొమ్మిది నెలలు గడుస్తున్న ఇంత వరకు ఆ దిశగా ప్రక్రియ చేపట్టకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికే అనేక మార్లు మంత్రులను, ఎమ్మెల్యేలను కలిసి తమ సమస్యలను లిఖిత పూర్వకంగా వినతిపత్రం అందజేశామని, అయినప్పటికీ సంబంధిత ప్రజా ప్రతినిధులు ఉద్యమకారుల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం తమను అవమానించినట్లుగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆనాటి 1963 తొలి దశ ఉద్యమంలో పాల్గొని జైలుకు వెళ్లిన వారికి, మరణించిన కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని కోరారు. ఎన్నికల్లో చెప్పిన విధంగా 250 గజాల ఇంటి స్థలం, ప్రస్తుతం జీవించి ఉన్న ఉద్యమకారులకు రూ.25 వేల పెన్షన్‌తో పాటు ఉచిత వైద్యం, బస్సులలో ఉచిత ప్రయాణం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మరోసారి ఎమ్మెల్యేను కలిసి విన్నవిస్తామని, సమస్యల పట్ల సానుకూల వైఖరి రానిపక్షంలో ఉద్యమకారులంతా ఏకమై కలెక్టరేట్ ఎదుట నిరాహార దీక్ష చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో తొలిదశ ఉద్యమకారులు జయరాజ్, రాంచందర్, గౌస్, లక్ష్మీనారాయణ, కామేశ్వరరావు, వీరస్వామి, యాదగిరి, సాంబయ్య, సత్యనారాయణ, శైలేందర్ తదితరులు పాల్గొన్నారు.






## త్రివేణిలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 24 - (ప్రభాతవార్త):
స్థానిక లక్ష్మీదేవిపల్లిలోని త్రివేణి పాఠశాలలో ముందస్తుగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ప్రత్యేక శోభను సంతరించుకుంది. చిన్నారులు శ్రీకృష్ణుని, గోపికల వేషధారణలతో ప్రాంగణమంతా కోలాహలంగా



మారింది. ఉట్టికొట్టే ప్రక్రియ, సంప్రదాయబద్ధమైన నృత్యాలు ఉత్సాహంగా ఉల్లాసభరితంగా కొనసాగాయి. ఈ కార్యక్రమంలో త్రివేణి డైరెక్టర్ గొల్లపూడి జగదీష్, సీఆర్‌వో మురళీకృష్ణ, ప్రిన్సిపాల్స్ వైవీ సురేష్, శ్రీనివాస్‌సింగ్, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య, ఫాతిమా పాల్గొన్నారు.

## చంద్రుగొండలో మున్నూరుకాపుల మౌనదీక్ష

చంద్రుగొండ, ఆగస్టు 24 - (ప్రభాతవార్త):
చంద్రుగొండ మండల కేంద్రంలో మండల మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో శనివారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మౌన దీక్షను మున్నూరు కాపు సంఘం చేపట్టింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు రామిశెట్టి సైదయ్య మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం మున్నూరుకాపు కార్పొరేషన్‌కు మూడు వేల కోట్లు నిధులు కేటాయించాలని, ప్రతీ నియోజకవర్గంలో మున్నూరుకాపు సంక్షేమ భవనానికి నిధులు కేటాయించాలని, కార్పొరేషన్ చైర్మన్ పదవిని పాలకవర్గాన్ని వెంటనే నియమించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ పదవుల్లో సైతం



మున్నూరుకాపులకు జనాభా దామాషా ప్రకారం తగిన ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం జిల్లా అడాహక్ కమిటీ కో కన్వీనర్ లంకా నరసింహారావు, రంగిశెట్టి రాము, అంచ కృష్ణ, పూసాల లక్ష్మీపతి, పులి సత్యం, ఆకుల శ్రీనివాసరావు, గంగారం సత్యనారాయణ, గాజుల ప్రసాద్, పసుపులేటి వెంకటేశ్వర్లు, ఆకుల రాంబాబు, బూసా శ్రీను, మక్కా రమేష్, సుంకర రామారావు, రంగిశెట్టి నరేష్, రామిశెట్టి వెంకటేశ్వర్లు, నాగిశెట్టి సందీప్‌లు పాల్గొన్నారు.

## మాలలను మనువాదులు అనడం మందాకృష్ణకు తగునా.?

చంద్రుగొండ, ఆగస్టు 24 - (ప్రభాతవార్త):
మాలలను మనువాదులు అనడం మందకృష్ణకు తగునా? చంద్రుగొండ మాలమహానాడు అధ్యక్షుడు బడుగు శంకర్ అన్నారు. శనివారం ఉదయం ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా మండలంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీల అధ్యక్షులకు, కార్యదర్శులకు వినతి పత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారత రాజ్యాంగాన్ని ఉపయోగించి 341 ఆర్టికల్‌ను పరిగణలోకి తీసుకోకుండా వర్గీకరణ ఎలా చేస్తారని ప్రశ్నించారు. వర్గీకరణ చేసేందుకు సుప్రీంకోర్టు తీసుకునే ప్రాతిపదిక ఏమిటని, కుల వివక్షత అంటరానితనం తరాల నుంచి ఉన్న ఈ సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వం వైఫల్యాలు చెందాయని, బలమైన శ్రామిక వర్గం పీడిత కులాలు హక్కుల కోసం ఉద్యమిస్తున్న సందర్భంలో వర్గీకరణ పేరా చిచ్చు పెట్టడం భావ్యమేనా అని అన్నారు.ఈ కార్యక్రమంలో తంబళ్ల మంగయ్య, బేతి నాగబాబు, బడుగు గణేష్, పోతురాజు రాజారావు, ఇల్లంగి బాలకృష్ణ,తలారి నాగేశ్వరరావు, లింగం మోహన్‌రావు, పిల్లి వెంకటేష్, బడుగు వినోద్, దాసరి రామారావు, రాయి రాజాలు పాల్గొన్నారు.

## గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భూమిపూజ

పాల్వంచ, ఆగష్టు 24 - (ప్రభాతవార్త):

గణపతి నవరాత్రి మహోత్సవములు పాల్వంచ వర్తక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నారు. వేద పండితులు నానిశర్మ ఆధ్వర్యంలో శనివారం భూమిపూజ చేసి పందిరిగుంజ నాటించారు. ఈ గణపతి నవరాత్రి మహోత్సవనకు పందిరి వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు, సత్యనారాయణ స్వామి వ్రతాలు, అష్టోత్తర పూజలు, హోమాలు, ఇవన్నీ కూడా జరుగుతాయి. అలానే ప్రతిభ ఉన్న పిల్లలకు అవార్డులు కూడా అంద జేయడం జరుగుతుందని, పాల్వంచ పట్టణంలో గత 50 సంవత్సరాలు నుంచి మొట్టమొదటి సారిగా గణపతి నవరాత్రుల మహోత్సవములు నిర్వహించడం ఘనత వర్తక సంఘానికే చెందుతుందని తెలియజేశారు. ఈ



కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు చలువాది ప్రకాష్, మహిపతి రామలింగం, పెండ్యాల కృష్ణమూర్తి, బచ్చు శ్రీనివాస్, వాసవీ క్లబ్ ప్రెసిడెంట్ గూడెపు శ్రీనివాస్, తాటికొండ సురేష్, ఉప్పల వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు, కొప్పారపు రాము, గర్రె శివ, శ్రీనివాస్, మహేశ్వరి, సత్యనారాయణ, సంపత్‌కుమార్ మంత్రి, కేకే ప్యాన్సీ, రజనికుమార్, దారా నరసింహారావులు పాల్గొన్నారు.




## ఐటీడీఏ ప్రాంగణంలో మొక్కలు నాటిన ప్రకృతి ప్రేమికుడు

చుంచుపల్లి, ఆగష్టు 24 - (ప్రభాతవార్త):

ప్రతీరోజు క్రమం తప్పకుండా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తున్న ప్రకృతి ప్రేమికుడు ఐదు సంవత్సరాల వయస్సు కలిగిన మూడ్ విశ్వామిత్ర చౌహాన్ ఐటీడీఏ ప్రాంగణంలో శనివారం మొక్కలు నాటారు. రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుతో కలిసి థాయిలాండ్ మామిడి మొక్కను నాటారు. ఈ సందర్భంగా ట్రైకార్ చైర్మన్ మాట్లాడుతూ... ప్రతీ రోజు మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణ కోసం పాటు పడుతున్న చిన్నారిని ప్రతీ ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని మొక్కలు నాటాలని, తద్వారా వాతావరణ సమతుల్యతను కాపాడాలని భావిత రాలకు మంచి స్వచ్ఛ మైన వాయువుతో కూడిన ప్రకృతిని కానుకగా ఇవ్వాలని కోరారు.



## శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

పాల్వంచ టౌన్, ఆగష్టు 24 - (ప్రభాతవార్త):



పాల్వంచ కాంట్రాక్టర్స్ కాలనీలోని శ్రీచైతన్య పాఠశాలలో శనివారం ముందస్తు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో కృష్ణుడు, గోపిక వేషధారణలో సందడి చేశారు. ఉట్టికొట్టే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఇస్మాయిల్ పాల్గొని చిన్నారులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్ మధు, సీ ఇంచార్జి నాగబాబు, ప్రైమరీ ఇంచార్జి స్వర్ణలత, ప్రీ ప్రైమరీ ఇంచార్జి శిరీష, విద్యార్థులు పాల్గొన్నారు.

## గిరిజనుల ఆణిముత్యం బెల్లయ్య నాయక్

– ఆయన సేవలకు అరుదైన గౌరవం దక్కింది

– ట్రైకార్ చైర్మన్ సన్మాన కార్యక్రమంలో వక్తలు

**పాల్వంచ టౌన్, ఆగష్టు 24 - ప్రభాతవార్త:** గిరిజనుల ఆణిముత్యం... ఎక్కడ సమస్య ఉన్నా వెంటనే స్పందించి నేనున్నా అంటూ ముందుండి పోరాడే నేత... మంచి మనిషి డాక్టర్ బెల్లయ్య నాయక్ అని, ఆయన చేసిన సేవలకు కాంగ్రెస్‌పార్టీ మంచి గుర్తింపును ఇచ్చిందని, అరుదైన స్థానాన్ని కల్పించి సముచిత స్థానం ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని వక్తలు కొనియాడారు. పాల్వంచ పట్టణంలోని కాంట్రాక్టర్స్ కాలనీలో రమేష్‌రాథోడ్, బానోత్ రవికుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ ట్రైకార్ చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్ సన్మాన కార్యక్రమాన్ని శనివారం రాత్రి నిర్వహించారు. తమ ఆహ్వానం మేరకు విచ్చేసిన బెల్లయ్య నాయక్‌కు ఈ సందర్భంగా రమేష్‌నాయక్ ధన్యవాదాలు తెలిపారు. పాల్వంచ మున్సిపల్ ఎన్నికలు, ట్రైకార్ నిధుల గురించి, వెనుకబడిన ప్రజల హక్కుల కోసం ఎంతో దూరం



అయినా వెళ్తానని బెల్లయ్య నాయక్‌కు తెలిపారు. ఈ సందర్భంగా నూకల రంగారావు, నాగా సీతారాములు, వైద్యులు శంకర్ నాయక్‌లు బెల్లయ్య నాయక్ ఉద్యమాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వాసం రామకృష్ణదొర, వెంకట్, సోయం సత్యనారాయణ, మోహన్ తేజావత్, బిక్కులాల్, అనీల్, ప్రసాద్, సపావత్ బాలకృష్ణ, దారా శ్రీనివాసరావు, బాబురావు, శివ మాలోత్, సురేష్, వేణు, చిరంజీవి, కృష్ణ, పాయం సత్యనారాయణ, కొండ్రు శ్రీరాములు, బీఈడీ కాలేజ్ ప్రిన్సిపాల్ వీరు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గొలగమూడి వెంకయ్యస్వామి ఆరాధన పూజల్లో పాల్గొన్న కొత్వాల

పాల్వంచ టౌన్, ఆగష్టు 24 - (ప్రభాతవార్త):



పాత పాల్వంచలో గొలగమూడి వెంకయ్యస్వామి ఆరాధన పూజల్లో డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు దంపతులు పాల్గొన్నారు. పాత పాల్వంచలోని మైసమ్మతల్లి దేవాలయం వద్ద ఉన్న అగ్నిమండలం భాస్కర్ స్వగృహంలో శనివారం జరిగిన ఆరాధన పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముత్యాల కోటేశ్వరరావు, కిలారు సుజాత, పాశం గోపాలరావు, రాంబాబు, వెంకట్, పాశం నరసింహారావులు పాల్గొన్నారు.

## సీజనల్‌వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

– వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ఫీవర్ సర్వే




**పినపాక, ఆగస్టు 24 - ప్రభాతవార్త:** సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. పినపాక మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ వైద్యశాల వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో శనివారం మడతనకుంట, బందాగిరీనగరం గ్రామాల్లో ఫీవర్ సర్వే చేయడం జరిగింది. సర్వేలో భాగంగా జ్వరంతో వారిని గుర్తించి వైద్యపరీక్ష నిర్వహించి మందుల ను పంపిణీ చేయడం జరిగింది. గ్రామ ప్రజలు డెంగ్యూ, మలేరియా, చికెన్‌గున్యా లాంటి వ్యాధులు బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. అనారోగ్య సమస్య తలెత్తినట్లైతే వెంటనే ప్రభుత్వ వైద్యశాఖలకు రావాల్సిన వైద్యుల సలహాలు తీసుకొని మందులను వాడాలని కోరారు. అదే విధంగా పాతరెడ్డిపాలెం పంచాయతీ పరిధిలోని చింతల బయ్యారం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారి, ఏఎన్ఎం, హెల్త్ అసిస్టెంట్, ఆశాలు పాల్గొన్నారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

– గోపిక, కృష్ణుడి వేషధారణల్లో చిన్నారులు

పినపాక, ఆగష్టు 24 - (ప్రభాతవార్త):



శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు మండల పరిధిలోని ఏడూళ్ల బయ్యారంలోని శ్రీవిద్య టెక్నో హైస్కూల్‌లో ఘనంగా నిర్వహించారు. సోమవారం కృష్ణాష్టమి పండుగ కావడంతో ముందస్తుగా శనివారం పాఠశాలలో ఉపాధ్యాయులు పాఠశాల నిర్వాహకులు శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా చిన్నారి విద్యార్థిని విద్యార్థులు చిన్ని కృష్ణుడు, గోపిక, రాధల వేషధారణలతో చూపరులను ఆకట్టుకున్నారు. రాధాకృష్ణుల జీవిత చరిత్రను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రిన్సిపాల్, డైరెక్టర్, ఉపాధ్యాయులు, టీచర్లు పాల్గొన్నారు.

## ఆత్మహత్యకు పాల్పడిన మహిళ చికిత్స పొందుతూ మృతి

పాల్వంచ క్రైం, ఆగష్టు 24 - (ప్రభాతవార్త):

మండలంలోని ఉల్వనూరు గ్రామానికి చెందిన పడిగే శ్రావణి తన భర్త వేదింపులు తట్టుకోలేక పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడి చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందింది. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి.. మండలంలోని బంజర గ్రామానికి చెందిన పడిగ శ్రావణి(25)కి 2020లో పడిగే బిక్షంతో వివాహం జరిగింది. గత రెండు సంవత్సరాల నుంచి మృతురాలి భర్త బిక్షం వేరే మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకొని తనను మానసికంగా, శారీరకంగా వేదింపులకు గురి చేస్తున్నాడు. దీంతో వేదింపులు తట్టుకోలేక ఈ నెల 21వ తేదీన ఉదయం 11 గంటలకు గడ్డిమందు సేవించి ఆత్మహత్య యత్నానికి పాల్పడింది. ఇది చూసిన కుటుంబ సభ్యులు ఆమెను ఆస్పత్రికి తరలించగా 23వ తేదీన చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలి తండ్రి వజ్జ నర్సింహారావు ఫిర్యాదు మేరకు రూరల్ ఎస్సై సుమన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# విద్యారంగాభివృద్ధికి ప్రభుత్వం కృషి

**-విద్యార్థులకు**


**లాప్‌ట్యాప్‌లందచేసిన 'నందిని'**

మధిర,ఆగస్టు24ప్రభాతవార్త

రాష్ట్రంలో ప్రభుత్వరంగంలోని విద్యావ్యవస్థను అభివృద్ధిచేయడమే లక్ష్యంగా రాష్ట్రంలోని ప్రజాప్రభుత్వం పాలనసాగిస్తున్నదని అమ్మఫౌండేషన్ ఛైర్‌పర్సన్ మల్లునందినివిక్రమార్క పేర్కొన్నారు. శనివారం మధిరలోని బిసిబాలికల వసతిగృహంలో జరిగిన ప్రెషర్స్‌డే కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈసందర్భంగా జ్యోతిప్రజ్వలన చేసిన అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్‌ప్రభుత్వం సిఎం రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లుభట్టివిక్రమార్కలు విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు బడ్జెట్‌లో నిధులను కేటాయింపుచేయడం జరిగిందన్నారు.



ప్రాధమిక విద్యారంగాన్ని కార్పోరేట్‌విద్యతో పోటీపడేవిధంగా మౌళికమార్పులతో పాటు అందుబాటులో ఉన్న సాంకేతిక విజ్ఞానాన్ని అందించేవిధంగా ఇంటర్‌నేషనల్‌స్కూల్‌ల నిర్మాణాలకు రూపకల్పనచేసిందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటును పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని లక్ష్యాన్ని ఎంచుకుని ఆశయం సాధించేదిశగా చదువుకుని ఉన్నతస్థాయికి ఎదిగి తల్లితండ్రులకు, ఈప్రాంతానికి పేరుతీసుకురావాలని కోరారు. అనంతరం గతేడాది మెరిట్‌లో ఉత్తీర్ణులైన వడ్డెరపు జయశ్రీ, దారాపృధ్వితేజ ,పాగిశశాంక్, కె.మణికంఠ, యం.నాగలక్ష్మి, రేగళ్లకౌశిక్ విద్యార్థులకు మధిర 9.10వార్డుల కౌన్సిలర్‌లు మల్లాదివాసు,సవిత దంపతుల సహకారంతో లాప్‌ట్యాప్‌లను అందచేసారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శిరీష, సుష్మా, నాయకులు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, సౌజన్య, సూరంశెట్టికిశోర్, మిర్యాలరమణ, శీలంవెంకటరెడ్డి, మున్సిపల్ వైస్‌ఛైర్‌పర్సన్ విద్యాలత, నిడమానూరువంశి ,పాటిబండ్ల సత్యంబాబులతో పాటు పలువురున్నారు.




## చిలుకూరులో విద్యార్థులకు సైకిళ్ళ పంపిణీ

మధిర,ఆగస్టు24ప్రభాతవార్త



మండల పరిధిలోని చిలుకూరు గ్రామంలో మాజీసర్పంచ్ నిడమానూరు సంధ్య, మండలకాంగ్రెస్ నాయకుడు వంశీకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు 30 సైకిళ్ళను అమ్మఫౌండేషన్‌ఛైర్‌పర్సన్ మల్లునందిని పంపిణీచేసారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామానికి సేవచేయాలన్న తపనతో పనిచేస్తున్న సర్పంచ్ దంపతులను ఆమె అభినందించారు. దాతల సహాయంతో అభివృద్ధి కార్యక్రమాలను గ్రామాన్ని దినదినాభివృద్ధి పథంలో నడిపించడం,తో పాటు ప్రజలలో అంకితభావాన్ని పెంపొందించడం అభినందనీయన్నారు. గ్రామంలో చేపడుతున్న అభివృద్ధిపనులకు తోడు గ్రామంలోని ప్రభుత్వ ఉన్నతపాఠశాలకు ఉపాధ్యాయుల కొరతను తీర్చాలని, విద్యార్థులకు విద్యావకాశాలను పెంపొందించాలని వంశీసంధ్యలు కోరడంతో ఈవిషయమై డిప్యూటీసిఎం మల్లుభట్టి విక్రమార్క దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరిస్తాననని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో సూరంశెట్టికిశోర్, ధనికుమార్, అద్దంకి రవికుమార్, పాటిబండ్ల సత్యంబాబు, తూమాటినవీన్‌రెడ్డి, దుంపావెంకటేశ్వరరెడ్డి, రంగాహనుమంతరావు, సందీప్, చక్రి, దారాబాలరాజు, బనావత్ వెంకటరమణనాయక్, కోటడేవిడ్,బిట్ర ఉద్దండయ్య,కర్నాటిరామారావు తదితరులున్నారు.

## ప్రతిఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలి

**-ప్రత్యేక సర్వేలో ఇంటింటికి వెళ్ళి నమోదులు**

**తహశీల్దార్ రాళ్ళబండిరాంబాబు**

మధిర,ఆగస్టు24ప్రభాతవార్త



అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదుచేసుకోవాలని మధిర తహశీల్దార్ రాళ్ళబండిరాంబాబు కోరారు. శనివారం ఆయన తన కార్యాలయంలో మండల పరిధిలోని అన్ని రాజకీయపార్టీల నాయకులతో స్పెషన్ సమ్మరిరివిజన్ పై అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 20 నుండి ఆక్టోబర్18వరకు ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఇంటింటికి వెళ్ళి ఓటర్ల జాబితా మేరకు గుర్తింపులు,నమోదులు, మార్పులు,చేర్పులను చేయడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమాన్ని ప్రత్యేకమైన ఆప్‌ద్వారా నిర్వహించడం ద్వారా ప్రతిఒక్కరి వివరాలను, వారి ఫోన్‌నెంబర్‌ను, అవసరంమేరకు ఆధార్‌నెంబర్‌లను జతచేసి నవీకరించడం జరుగుతుందన్నారు. 29అక్టోబర్ నాడు ముసాయిదా ను ప్రకటించడం జరుగుతుందని, దీనిపై అభ్యంతరాలను నమోదు చేసుకునేందుకు నెలరోజుల గడువు ఉంటుందన్నారు. అలాగే తుది ఎలక్ట్రోరల్ జాబితాను 2025జనవరి6న ప్రకటించడం జరుగుందన్నారు. ప్రతి వార్డులు, పోలింగ్‌బూత్‌ల వారిగా ఓటర్ల నమోదు ప్రక్రియలో రాజకీయపార్టీల ప్రతినిధులు తోడ్పాటునందించాలని ఆయన కోరారు. రాజకీయపార్టీలకు చెందిన మార్నిడిపుల్లారావు, మైనీడిజగన్, నిడమానూరివంశీ, పాపట్లరమేష్, రామిశెట్టినాగేశ్వరరావు, బొగ్గుల భాస్కర్‌రెడ్డిలతో పాటు పలువురున్నారు.

## దివ్యాంగులకు ట్రై సైకిళ్ళ పంపిణీ చేసిన మల్లు నందిని

బోనకల్ ఆగస్టు 24, ప్రభాతవార్త :



అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆ సంస్థ ఛైర్మన్ మల్లు నందిని విక్రమార్క ట్రై సైకిల్ పంపిణీ చేశారు. ఆదివారం స్థానిక ఎస్ఆర్ కళ్యాణ మండపంలో 20మంది దివ్యాంగులకు ఆమె చేతుల మీదుగా ట్రై సైకిళ్ళను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని, ప్రజా సమస్యల పరిష్కారంలో పారదర్శకంగా పనిచేస్తుందన్నారు. అనంతరం ఇటీవల చేతికి శస్త్ర చికిత్స చేయించుకున్న గాంధీపథం కన్వీనర్ పాసంగులపాటి కోటేశ్వరరావును స్వగృహానికి వెళ్ళి పరామర్శించి యోగక్షేమాలు తెలుసుకున్నారు. కాంగ్రెస్ మండలాధ్యక్షులు గాలి దుర్గారావు, పీసీసీ కార్యదర్శి పైడిపల్లి కిషోర్, కలకోట పీఏసీఎస్ అధ్యక్షులు కర్నాటి రామకోటేశ్వరరావు, వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్, భూక్యా సైదానాయక్, బంధం నాగేశ్వరరావు, వై సుబ్బారావు, పిల్లలమర్రి నాగేశ్వరరావు, చేబ్రోలు వెంకటేశ్వర్లు, బీపీ నాయక్, పాల్గొన్నారు.

## పలు గ్రామాలలో హెల్త్ క్యాంపు ఏర్పాటు

బోనకల్ ఆగస్టు 24, ప్రభాతవార్త :

సీతానగరం, లక్ష్మీపురం, మోటమర్రి, చిరునోముల గ్రామాల్లో హెల్త్ క్యాంపు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జ్వరాలు ఉన్న కారణంగా ఈ హెల్త్ క్యాంపును ఏర్పాటు చేసి ప్రజలకు మందులు ఇచ్చి అవసరమైన వారికి పరీక్షలు, అందరికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. అనంతరం సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో ప్రజలు కూడా ఇంటి చుట్టూరా పరిసరాల పరిశుభ్రత పాటించి వారి ఇండ్లల్లో ఎక్కడా నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తగా ఉంచుకోవాల్సిందిగా సూచించారు. ఈ సందర్భంగా ఇండ్లలో పాత టైర్‌లు, పూల కుండీలు, కూలర్‌లు, ఫ్రిజ్ వెనుక కంటైనర్ వీటిలో నిల్వ ఉండే నీటిలో దోమలు ఎక్కువ పెరుగుతాయి. కావున నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని తెలిపారు. అనంతరం వారంలో 2సార్లు అనగా మంగళవారం, శుక్రవారం డ్రైడే కార్యక్రమాలు జరుగుతాయి. సిబ్బందికి అందరూ సహకరించాలని కోరారు. సీహెచ్‌వో శ్రీనివాసరావు, హెల్త్ సూపర్‌వైజర్ దానయ్య, హెచ్‌వి శ్రీలక్ష్మి, హెచ్‌వి శోభ, డా॥ ప్రశాంత్, డా॥ కావ్య, ఎంఎల్‌హెచ్‌పి ప్రియాంక, ఎంఎల్‌హెచ్‌పి సింధు, ఎఎన్ఎం, ఆశాలు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

మధిరరూరల్, ఆగస్టు 24, ప్రభాతవార్త:



డిప్యూటీ సీఎం, మధిర ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క కృషితో మధిర మండలం మర్లపాడు గ్రామానికి చెందిన శీలం తిరుపతమ్మకు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.16వేల చెక్కును శనివారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ అందజేశారు. యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అద్దంకి రవికుమార్, నాయకులు నిడమానూరి వంశీకృష్ణ, చిలివేరు బుచ్చి రామయ్య, కర్నాటి రామారావు, పులిబండ్ల చిట్టిబాబు, కరివేద రాంబాబు, సాలిక సురేష్, ఆదిమూలం శ్రీనివాస్, కొంగర రమేష్ పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

ఎర్రుపాలెం, ఆగస్టు 24, ప్రభాతవార్త :



మండల కేంద్రమైన ఎర్రుపాలెం గ్రామంలో బనిగండ్లపాడు ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యులు డా॥ సాకేత్‌రెడ్డి ఆద్వర్యంలో వైద్యసిబ్బంది గ్రామంలో గృహ సందర్శన ద్వారా జ్వర సర్వే నిర్వహించి ఉచిత వైద్యశిబిరం నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డా॥ సాకేత్‌రెడ్డి మాట్లడుతూ... వర్షాకాలంలో వచ్చే వ్యాధులైన డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, అతిసార వంటి వ్యాధులు సోకే అవకాశం ఉన్నందున ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. సీహెచ్‌వో కాంతమ్మ, సూపర్‌వైజర్ వేణుగోపాల్, హెల్త్ అసిస్టెంట్ వెంకటేశ్వరరెడ్డి, సుధాకర్, ఎఎన్ఎం స్నేహ, బ్రీడింగ్ చెక్కర్ నరేష్, ఆశా కార్యకర్తలు విజయ, రమణ, కోటమ్మ, హేమలత తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులు ఇల్లు, ఇళ్ళస్థలాల కోసం కృషి చేస్తా

**అమ్మ ఫౌండేషన్ ఛైర్మన్ మల్లు నందిని**

బోనకల్, ఆగస్టు 24, ప్రభాతవార్త :

బోనకల్ మండలంలో వివిధ పత్రికలలో ఎన్నో సంవత్సరాలుగా వర్కింగ్ జర్నలిస్టులుగా పని చేస్తున్న వారికి ఇల్లు, ఇళ్ళ స్థలాలు ప్రభుత్వం వైపు నుంచి ఇప్పించేందుకు తన వంతు కృషి చేస్తానని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని హామీ ఇచ్చారు. మండల కేంద్రంలోని ఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఓ కార్యక్రమంలో పాల్గొనటానికి వచ్చిన మల్లు నందని మండల పరిధిలోనే పలువురు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో వర్కింగ్ జర్నలిస్టులు శనివారం ఆమెకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె వర్కింగ్ జర్నలిస్టులతో ప్రత్యేకంగా మాట్లాడుతూ.... మండల కేంద్రంలో 2,3చోట్ల ప్రభుత్వ స్థలం ఉందని వర్కింగ్ సీనియర్ జర్నలిస్టులు తేనె వెంకటేశ్వర్లు, తమ్మారపు వెంకటేశ్వర్లు, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సురభి వెంకన్న ఆమె దృష్టికి తీసుకెళ్ళారు. దీంతో ఆమె స్పందిస్తూ వర్కింగ్ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ఇల్లు, ఇండ్ల స్థలాల సమస్యను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క దృష్టికి వెంటనే తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. మండలంలో వర్కింగ్ జర్నలిస్టుల కోసం ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించమని డిప్యూటీ సీఎం ద్వారా రెవిన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేయించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మండలంలో అనేక మంది వర్కింగ్ జర్నలిస్టులు ఎన్నో ఏళ్ళుగా వృత్తినే నమ్ముకొని జీవిస్తున్నారని ఈ విషాన్ని తాను స్వయంగా చూస్తున్నానని తెలిపారు. జర్నలిస్టులో ఎక్కువ మంది పేదవారు ఉన్నారని వారందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు, ఇండ్ళ స్థలం తప్పనిసరిగా ఇస్తుందన్నారు. తాను కూడా డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళ్ళి త్వరలోనే సమస్య పరిష్కారానికి పులిస్టాప్ పెడతామని హామీ ఇచ్చారు. వినతిపత్రం అందజేసిన వారిలో ప్రెస్ క్లబ్ మండల కార్యదర్శి యార్లగడ్డ శ్రీనివాసరావు, కోశాధికారి ఆకేన పవన్, ప్రెస్ క్లబ్ సభ్యులు రేగళ్ళ శ్రీనివాసరావు, యార్లగడ్డ శ్రీనివాసరావు, పారా శ్రీనివాసరావు, కటికల శ్యాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# భారీ స్థాయిలో నకిలీ ఎరువుల దందా!!

**-అక్రమార్కులకు వత్తాసు పలుకుతున్న అధికారులు**

**-సంచులు కంపెనీవి..**

**ఎరువులు నకిలీ..?**



**దమ్మపేట, ఆగస్టు 24 ప్రభాతవార్త:** గత కొన్ని సంవత్సరాలుగా నకిలీ ఎరువుల దందా భారీ స్థాయిలో మూడు పువ్వులు ఆరు కాయలు అన్న చందంగా కొనసాగుతుంది. దమ్మపేట మండలంలో ఇద్దరు ఎరువుల దుకాణాలు నిర్వహించే వ్యక్తులు ఈ దందాకు శ్రీకారం చుట్టినట్లు పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. దమ్మపేట కేంద్రంగానే ఈ నకిలీ ఎరువుల సరఫరా జరుగుతుందని రైతులు పేర్కొంటున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ వ్యాపారులు రైతులకు నకిలీ రశీదులు ఇవ్వడంతో పాటు రైతుల అవసరాలను ఆసరాగా చేసుకొని నకిలీ ఎరువులను అందజేయడంతో పాటు వీటిపై అధిక వడ్డీలు రైతుల వద్ద నుండి వసూలు చేస్తున్నట్లు పలువురు రైతులు గగ్గోలు పెడుతున్నారు. దమ్మపేట మండల కేంద్రంగా దమ్మపేటతో పాటు భద్రాచలం, ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడ రూరల్ ప్రాంతాలకు ఈ నకిలీ ఎరువుల సరఫరా జరుగుతున్నట్లు విశ్వసనీయ సమాచారాన్ని తెలుసుకున్న ఫెర్టిలైజర్స్ టాస్క్‌ఫోర్స్ హైదరాబాద్ అధికారులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఈ వ్యాపారుల యొక్క గత ట్రాక్ రికార్డును, వారికి సంబంధించిన వ్యాపార లావాదేవీలతో పాటు ఈ వ్యాపారుల బ్యాంకు ఖాతాలపై దృష్టిసారించినట్లు నమ్మదగిన సమాచారం. గతంలో సత్తుపల్లి కేంద్రంగా నకిలీ ఎరువులు తయారు చేసి విక్రయించిన వ్యాపారులు దమ్మపేటకు చెందిన ఈ ఎరువుల దుకాణ దారులకు తత్సంబంధాలు కలిగి ఉండటంతో టాస్ క్ఫోర్స్ అధికారుల దర్యాప్తుకు ఈ తత్సంబంధాలు మరింత ఊతమిస్తున్నాయి. వ్యవసాయ శాఖ అధికారుల కనుసన్నల్లోనే సంచుల మార్పిడి పెద్ద ఎత్తున జరుగుతుందని జమేదారు బంజర గ్రామానికి చెందిన పలువురు రైతులు ప్రభాతవార్త వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నకిలీ ఎరువుల పట్ల కొమ్ముగూడెం, సుధాపల్లి, పట్వారిగూడెం, పెద్దగొల్లగూడెం, ఆకినేపల్లి గ్రామాలకు చెందిన రైతులతో పాటు దమ్మపేట రైతులు సైతం పెద్ద ఎత్తున అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. తాము ఇంత కాలం మోసపోయామని ఆవేదన వ్యక్తం చేశారు.

**నకిలీ ఎరువుల తయారీ:**

నెల నెల ఒక తోట నుండి మరో తోటకు రాత్రి సమయాలలో ప్రదేశాలు, ప్రాంతాలు మారుస్తూ ఎవరికి అనుమానం రాకుండా కంపెనీ సంచులు తీసుకువచ్చి ఆ వ్యాపారులకు నమ్మకస్తులైన వారిని రోజుకి ఐదుగురు చొప్పున కూలీలను మాట్లాడుకొని ఈ కంపెనీ సంచులలో వ్యాపారులు తయారు చేసిన నకిలీ ఎరువులను ఆ సంచులలో నింపుతూ 25 కేజీలు, 50 కేజీల సంచులను ప్రత్యేకంగా తయారు చేయించి రైతులకు అనుమానం రాకుండా కంపెనీ ఏ విధంగా సీల్ వేస్తుందో అదే విధంగా తయారు చేసి వివిధ ప్రాంతాలకు అర్ధరాత్రి సమయంలో వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాలతో ఎటువంటి సందేహాలు కలగకుండా ఈ ఎరువులను సరఫరా చేస్తున్నట్లు పలువురు రైతులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ములకలపల్లి మండలం వద్ద ఈ నకిలీ ఎరువుల లారీని పలువురు వ్యక్తులు విలేకర్లమంటూ ఆపి వ్యాపారస్థుల నుండి భారీ స్థాయిలో సొమ్ములు వసూలు చేసి లారీని విడిచిపెట్టడం జరిగిందని అప్పట్లో ఈ విషయం పెద్ద చర్చగా మారిందని రైతులు గుర్తు చేస్తున్నారు. ఈ సంఘటనకు వ్యవసాయ శాఖ అధికారులు సైతం వారి పూర్తి సహాయ సహకారాలు అందించినట్లు తెలిసింది.

**అక్రమార్కులకు వత్తాసు పలుకుతున్న వ్యవసాయ అధికారులు:**

నకిలీ ఎరువుల దందా నిర్వహిస్తున్న వ్యాపారులకు రైతులు పక్షపాతిగా వ్యవహరించాల్సిన బాధ్యత ఉండి అక్రమార్కులకు వత్తాసు పలుకుతూ లంచాలకు అలవాటు పడి ఈ నకిలీ దందాను స్వయంగా వ్యవసాయ అధికారులే ప్రోత్సహిస్తున్నట్లు పేరుచెప్పడానికి ఇష్టపడని ఒకే గ్రామానికి చెందిన 10 మంది రైతులు ప్రభాతవార్త వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో విధిలేని పరిస్థితిలో రైతులు సంఘటితమై ఫెర్టిలైజర్ టాస్క్‌ఫోర్స్ హైదరాబాద్ అధికారుల దృష్టికి తీసుకువెళ్ళినట్లు కాగా ఆ అధికారులు ఈ నకిలీ ఎరువుల తయారీ దారులపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు రైతులు తెలుపుతున్నారు.

**రాజకీయ నాయకుల బెదిరింపులు:**

ప్రభాతవార్త ఈ విషయంపై సమగ్రంగా వివరాలు సేకరిస్తున్న సమయంలో పలుకుబడి కలిగిన పలువురు రాజకీయ నాయకులు ఈ వార్త ప్రచురించవద్దని అవసరమైతే తాము మీ యాజమాన్యంతో మాట్లాడతామని ఈ వార్త ప్రచురితమైతే విలేకరికి ఎలా బుద్ధిచెప్పాలో తమకు బాగా తెలుసుని నేరుగా బెదిరించడం జరిగింది.

**ఏఓ వివరణ:**

దమ్మపేట వ్యవసాయ శాఖ అధికారి చంద్రశేఖర్ రెడ్డిని ప్రభాతవార్త ఈ విషయంపై వివరణ కోరగా తాను జ్వరంతో బాధపడుతున్నానని ఎవరి పాపం వారిదేనని తాను ఇప్పుడు స్పందించే స్థితిలో లేనని తెలిపారు.



## కలుషిత నీటిని తాగి 9 మందికి అస్వస్థత

**- మెరుగైన వైద్యం కోసం ఆస్పత్రికి తరలింపు**

**పాల్వంచ టౌన్, ఆగస్టు 24 – ప్రభాతవార్త:**



మండలంలోని పాత సూరారం కోయగుంపు గ్రామంలో కలుషిత మంచినీటితో తొమ్మిది మంది అస్వస్థతకు గురైన సంఘటన శనివారం ఉదయం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం... గత రెండు రోజులుగా గ్రామంలో వాంతులు విరోచనాలతో గ్రామస్తులు కొందరు వేరువేరుగా అస్వస్థతకు గురై ఆస్పత్రుల పాలయ్యారు. ఎవరికి వారు విడివిడిగా ఆస్పత్రులకు వెళ్లి చికిత్స చేయించుకోవడంతో ఈ విషయం బయటికి రాలేదు. కానీ శుక్రవారం అర్ధరాత్రి నుంచి శనివారం ఉదయం వరకు మొత్తం తొమ్మిది మంది ఒకేసారిగా వాంతులు, విరోచనాలతో బాధపడుతూ ఉండటంతో వారిని వారి కుటుంబ సభ్యులు 108 సహాయంతో పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వెంటనే స్పందించిన వైద్యులు చికిత్స అందించారు. వీరిలో ఒకరి పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం ఆస్పత్రికి తరలించారు. కాగా వీరందరూ అస్వస్థతకు గురవటానికి కారణం కలుషిత మంచినీరా... లేక ఇతర కారణాలు ఏమన్నా ఉన్నాయా అనేది తేలియాల్సి ఉంది.

## ప్రభుత్వ ఆస్పత్రిలో విధుల పట్ల నిర్లక్ష్యం

**పాల్వంచ టౌన్, ఆగస్టు 24 – ప్రభాతవార్త:**



పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని నవభారత్ ప్రభుత్వ వైద్యశాలలో సమయం ఉదయం 10.45 గంటలు అవుతున్నా కానీ ఇంత వరకు డాక్టర్ అందుబాటులో లేరు. చుట్టుపక్క గ్రామాల ప్రజలు విష జ్వరాల బారిన పడి ఆస్పత్రికి వస్తే అక్కడ విధులు నిర్వహిస్తున్న అధికారులు సెల్‌ఫోన్ల ద్వారా కాలక్షేపం చేస్తూ రోగులను పట్టించుకోవడం లేదు. దయ ఉంచి అధికారులంతా గమనించి విధుల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులను మందలించి ఆస్పత్రిలో డాక్టర్ అందుబాటులో ఉండే విధంగా చుట్టుపక్కల ప్రజలు కోరుకుంటున్నారు.

# విజృంభిస్తున్న డెంగ్యూ, టైఫాయిడ్ జ్వరాలు

**అప్పులపాలవుతున్న సాధారణ,మధ్య తరగతి కుటుంబాలు**

**సాధారణ జ్వరమని నిర్లక్ష్యం చేస్తే అంతే..**

**పడిపోతున్న ప్లేట్‌లెట్స్**



**దమ్మపేట,ఏజెన్సీ,ఆగస్టు ,24,ప్రభాతవార్త ;** మండలంలో డెంగ్యూ, టైఫాయిడ్ జ్వరాలు ప్రబలుతుండటంతో ప్రజలు విలవిలలాడుతున్నారు.వర్షా కాలంలో సిజనల్ వ్యాదులు రావటం పరిపాటి.ఈ సారి మాత్రం అందుకు భిన్నంగా డెంగి,టైఫాయిడ్ జ్వరాలు సోకుతున్నాయి.మండల పరిధీలోని గండుగులపల్లి, పట్వారిగూడెం,పూసుకుంట,చిల్లగుంపు,వంటి ఏజెన్సీ ప్రాంతాలతో పాటు దమ్మపేట మండల కేంద్రంలోను డెంగి,టైఫాయిడ్ జ్వరాలు ప్రబలుతున్నాయి.ఈ జ్వరాల బారిన పడ్డ వారు జలుబు,కాళ్ళు,కీళ్ళ నోప్పులతో భాదపడుతున్నారు.ప్లేట్‌లెట్స్ పడిపోయి ప్రజలు తీవ్ర అందోళన చెందుతున్నారు.ఈ జ్వరాల బారిన పడిన వారు సత్తుపల్లి,ఖమ్మం,కొత్తగూడెం వంటి ప్రాంతాలకు వెళ్ళి ప్రయివేటు వైద్యాన్ని అశ్రయిస్తున్నారు. టెస్టులు,వైద్యాం కు పది వేల మొదలుకుని లక్షల్లో ఖర్చు అవుతుండటంతో సామాన్యుడు,మధ్యతరగతి వాళ్ళు అప్పులపాలవుతున్నారు.చిన్న పిల్లలకు కూడా డెంగి బారిన పడుతున్నారు.దీనితో పిల్లల తల్లి దండ్రులు అందోళన చెందుతున్నారు.ప్రభుత్వ వైద్యాశాలలో డెంగి,టైపాయిడ్ జ్వరాలకు వైద్యం అందుబాటులో ఉన్న ప్రాణభయంతో రోగులు వైద్యం కోసం ప్రయివేటు అసుపత్రులను అశ్రయిస్తున్నారు. దీనితో ప్రభుత్వ అసుపత్రిలో కేసులు తక్కువ శాతం నమోదవుతుంది.గ్రామాలలో వైద్య శిబిరాలు నిర్వహించి డెంగి,టైఫాయిడ్ జ్వరాలపైమరింత అవగాహన కల్పించాలని కొంత మంది కోరుతున్నారు.

**సీజనల్ వ్యాదులపై జాగ్రత్తలు పాటించాలి...**

**డాక్టర్ మణిదీప్ ప్రభుత్వ వైద్యాధికారి**



సీజనల్ వాదులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,ఇంటి చుట్టు,చెత్త,చెదారం,నీరు నిల్వ లేకుండా చూడాలన్నారు.గ్రామంలో పారిశుద్ధ్య పనులు సక్రమంగా నిర్వహిచాలని,గ్రామంలో ప్రతి ఇంటికి సర్వేనిర్వహించామన్నారు.డెంగి కేసులు,టైఫాయిడ్ ప్రభుత్వ అసుపత్రిలో రెండు కేసులు మాత్రమే నమోదయ్యా యన్నారు. జ్వరం వచ్చినవారికి టేస్ట్‌లు చేస్తున్నమని జ్వరం తగ్గిన రెండు,మూడు రోజులకు ప్లేట్‌లెట్స్ పడిపోతున్నయని తరువాత పేషెంట్లు తిరిగి ప్రయివేటు వైద్యాన్ని అశ్రయించ కుండా ప్రభుత్వ అసుపత్రికి వచ్చి చికిత్స తీసుకోవాలని తెలిపారు.

**డెంగిని ఆరోగ్యశ్రీలో చేర్చాలి..**

**ఆదివాసి నాయకుడు తంబళ్ల రవి**



డెంగి కేసులను ఆరోగ్యశ్రీలో చేర్చాలని ఆదివాసి నాయకుడు తంబళ్ల రవి అన్నారు. మండ లంలోని అనేక ఏజెన్సీ గ్రామలలో డెంగి, టైఫాయిడ్ జ్వరలతో అసుపత్రుల పాలవు తున్నరని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టల న్నారు. ప్రభుత్వ అసు పత్రులలో అవసరమైన సౌకర్యలు, మందులు ఉంచటం లేదని,నిరుపేద రోగులు అనేక అర్ధిక ఇబ్బందులు పడుతున్నారని అవేదన వ్యక్తం చేశారు.డెంగి జ్వరలను రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య శ్రీ లో చేర్చాలని డిమాండ్ చేశారు.

# జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు వచ్చే వరకు పోరు ఆగదు

**హౌసింగ్ కమిటీ నిర్లక్ష్య ధోరణి మారాలి**
**ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్‌బాబు సూచన**
**డైరెక్టర్ల ఇంటిని ముట్టడించి నిరసన తెలిపిన జర్నలిస్టులు**
**ఇళ్ల స్థలాలు ప్రక్రియ వేగవంతం చేయాలని డిమాండ్**
**వారం రోజుల్లోగా హౌసింగ్ కమిటీ సమావేశం ఏర్పాటు చేయాలని అల్టిమేటం**



ఖమ్మం, ఆగస్టు 24, ప్రభాతవార్త: 400 మంది జర్నలిస్టుల సొంతింటి కలను సాకారం చేసుకునేందుకు గత రెండు దశాబ్దాలుగా జర్నలిస్టులు ఎదురు చూస్తున్నారని వారి ఆశలపై నీళ్లు చల్లే విధంగా హౌసింగ్ కమిటీలోని కొందరు సభ్యులు వ్యవహరిస్తున్న తీరు మారాలని లేని పక్షంలో తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్‌బాబు హెచ్చరించారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశంపై శనివారం ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో జర్నలిస్టుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రమేష్‌బాబు మాట్లాడుతూ ఇళ్ల స్థలాల ప్రక్రియ రోజు రోజుకు తీవ్ర జాప్యం కావడంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కమిటీలో ఇష్టం లేని వారు తక్షణమే తప్పుకోవాలని కమిటీలో ఉన్నవారు బాధ్యతగా పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. కాలయాపన చేస్తూ గతంలో మాదిరిగానే జర్నలిస్టులకు అన్యాయం చేయాలని చూస్తే సహించేది లేదని ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. హౌసింగ్ కమిటీ మార్పు అనివార్యమైతే ఆ దిశగా నూతన కమిటీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో కమిటీలో మార్పులు చేర్పులు అవసరమైతే అదనంగా మరికొంతమంది సభ్యులను కమిటీలో చేర్చుకోవాలని సూచించారు. కమిటీలో కొందరు వ్యక్తుల మధ్య బేదాభిప్రాయాలు వచ్చి సమన్వయ లోపంతో సమావేశాల నిర్వహణకు కాలాయాపన జరుగుతున్నట్లు వస్తున్న ప్రచారానికి స్వస్తి పలకాలని కోరారు. జర్నలిస్టుల ఆకాంక్ష నెరవేరేవరకు ప్రతి ఒక్కరు తమ వంతుగా కృషి చేయాలని ఇళ్ల స్థలాలు సాధించేవరకు ప్రతి ఒక్కరు తమ వంతుగా కృషి చేయాలని ఇళ్ల స్థలాలు సాధించే వరకు పోరాడాలని విజ్ఞప్తి చేశారు. వారం రోజుల్లోగా తక్షణమే హౌసింగన కమిటీ సమావేశమై భవిష్యత్తు కార్యాచరణ రూపొందించాలని లేని పక్షంలో ప్రెస్ క్లబ్ కమిటీ తీసుకునే నిర్ణయాలకు బాధ్యత వహించాల్సి వస్తుందని అందుకు హౌసింగ్ కమిటీ తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.





**డైరెక్టర్ల ఇంటి ఎదుట గాంధీ గిరి తరహా జర్నలిస్టుల నిరసన:**

ఇళ్ల స్థలాల ప్రక్రియలో హౌసింగ్ కమిటీ వ్యవహరిస్తున్న నిర్లక్ష్య ధోరణికి నిరసనగా ఖమ్మం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల హౌసింగ్ కమిటీ డైరెక్టర్ల ఇంటి ఎదుట మొదటి విడతలో గాంధీ గిరి తరహా నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. హౌసింగ్ కమిటీ డైరెక్టర్లు సివిఆర్ శ్రీనివాస్‌కు గులాబీ పువ్వులు ఒడజేసి నిరసన వ్యక్తం చేశారు. మరో డైరెక్టర్ మాటేటి వేణు నివాసం ఉంటున్న అపార్ట్‌మెంట్‌కు జర్నలిస్టులు వెళ్లగా ఆ సమయంలో వేణు లేకపోవడంతో అతను నివాసం ఉంటునన అపార్ట్‌మెంట్ గేటు వద్ద రోజా పూలతో నిరసన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు న్యాయం జరిగే వరకు తమ వంతు కృషి చేయాలని డైరెక్టర్లకు విజ్ఞప్తి చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో సమావేశం జరుగుతుండగా హౌసింగ్ కమిటీ అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి ఖదీర్, డైరెక్టర్ కనకం సైదులు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రమేష్‌బాబుకు ఫోన్ చేసి జరిగిన పరిణామాలపై జర్నలిస్టుల సమక్షంలో లౌడ్ స్పీకర్ ద్వారా వివరణ ఇచ్చారు. త్వరలోనే సమావేశం ఏర్పాటు చేసి కార్యచరణ రూపొందిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ రామిశెట్టి విజేత, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు టిఎస్ చక్రవర్తి, కెరటం నాగయ్య, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కొరకొప్పల రాంబాబు, కోశాధికారి టిక్కి గోపి, సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డి, మహిళా జర్నలిస్ట్ ఈశ్వరి, శ్రీదేవి, జర్నలిస్ట్ నేతలు పొనకాలరావు, వెంకటకృష్ణ, తిరుపతిరావు, గోవింద్, నరేంద్ర, బండి కుమార్, పులి శ్రీను, ఉత్కంఠం శ్రీను, అక్షర విజ్ఞానం రమేష్, హస్సేన్, వెంకటాద్రి, ప్రభాకర్‌రెడ్డి, ఇస్సాంపల్లి వెంకటేశ్వర్లు, మురళి, నల్లమోతు శ్రీను, ఖాసీం, ఉపేందర్, వేణుగోపాల్, వెంకట్, గణేష్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




**ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్**



## ఎస్‌బిఐటిలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

ఖమ్మం,విద్యావిభాగం, ఆగస్టు 24, ప్రభాతవార్త:



స్థానిక ఎస్‌బిఐటి అటానమస్ కళాశాలలో శనివారం 2020-24 బీటెక్ విద్యార్థులకు ఘనంగా గ్రాడ్యుయేషన్ డే జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జెఎన్టియు ప్రొఫెసర్ బి.వి.రామ నరేష్ మాట్లాడుతూ కళాశాల అందించిన విద్యాపరమైన నైపుణ్యాభివృద్ధి పరమైన శిక్షణను ఉపయోగించుకుని విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ప్రఖ్యాత సంస్థలతో విద్యార్థులలో నైపుణ్యతను పెంపొందించి అత్యధిక ప్లేస్‌మెంట్స్ అందిస్తున్న ఎస్బిఐటి కళాశాలను ఈ సందర్భంగా అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ శ్రీ గుండాల కృష్ణ మాట్లాడుతూ విద్యార్థి దశను ముగించుకుని ఉద్యోగ దశలోకి అడుగుపెడుతున్న విద్యార్థులను దీనికి కృషి చేసిన సిబ్బందిని అభినందించారు. కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ డాక్టర్ ధాత్రి మాట్లాడుతూ సమకాలీన అంశాలకు సంబంధించిన వివిధ కోర్సులలో ట్రెనింగ్ పొందుతూ విద్యార్థులు ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.రాజ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే.అమిత్ బిందాజ్, డైరెక్టర్స్ జి.ప్రవీణ్‌కుమార్, గంధం శ్రీనివాసరావు, డాక్టర్ ఏవివి శివ ప్రసాద్, డాక్టర్ నూనె శ్రీనివాసరావు, హెచ్ఓడిలు డాక్టర్ టి.చరణ్‌సింగ్, జి.సురేష్ అధ్యాపకులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## వికాస్ స్కూల్లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

ఖమ్మం విద్యావిభాగం, ఆగస్టు 24, ప్రభాతవార్త: ఖమ్మంనగరంలోని విడిఓస కాలనీలోని వికాస కిండర్ గార్డెన్ స్కూల్‌లో శ్రీ కృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పండుగ వాతావరణాన్ని తలపించేలా పాఠశాలను వివిధ రకాల పూలమాలతో అలంకరించి ఆహ్లాదంగా వేడుకలను జరిపారు. శ్రీకృష్ణ, రాధ, గోపిక వేషధారణలలో చిన్నారులు అద్యాంతరం అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల మైదానంలో ఉట్టి ఏర్పాటు చేసి ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నారులచే ఇటువంటి కార్యక్రమాలు చేయించటం వలన, తరగతి గదిలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఉంటారనే ఆలోచనతో వివిధ రకాలైన సాంస్కృతిక కార్యక్రమాల్ని నిర్వహిస్తూ విద్యార్థులలో విషయాల పట్ల ఆసక్తి పెంపొందించేలా ప్రోత్సాహిస్తున్నామని కరస్పాండెంట్ ప్రిన్సిపల్ వై.లావణ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునీలు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## రెజోనెన్స్ శ్రీనగర్‌లో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

ఖమ్మం విద్యావిభాగం, ఆగస్టు 24, ప్రభాతవార్త:



స్థానిక శ్రీనగర్ కాలనీలో గల రెజోనెన్స్ స్కూల్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుడు గోపికల వేషాదారణలో విచ్చేసి వారి ఆటపాటలు కేరింతలతో అందరి మనసులను మైమరిపిస్తూ ఎంతో ఉత్సాహంగా పాల్గొని ముద్దు బాలకృష్ణుడి జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. రెజోనెన్స్ స్కూల్ శ్రీనగర్‌లో దేవదేవుడైన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలలో విద్యార్థినులు, విద్యార్థులు గోపికలు, బాలకృష్ణుల వేషాదారణలో విచ్చేసి అందరిని ఆకట్టుకొని బాల కృష్ణుల అల్లరులతో అబ్బుర పరుస్తూ గోపికలు ఉట్టి లాగుతుండగా బాలకృష్ణులు ఉట్టిని కొట్టి అందరిని ఆనందతన్మయత్వం చెందిస్తూ ఆ దేవదేవుని వేడుకను ఘనంగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ చిన్నికృష్ణుల గోపికల వేషాదారణలో వచ్చి అందరిని ఆనందపరిచిన విద్యార్థి, విద్యార్థులను అభినందిస్తూ సుఖసంతోషాలతో మంచి విద్యాబుద్ధులు కలగాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కృష్ణవేణి, ప్రిన్సిపాల్ బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## జేఎన్టీయూహెచ్ ఫలితాలలో ప్రతిభ కనబర్చిన ప్రియదర్శిని విద్యార్థినులు

ఖమ్మం విద్యావిభాగం, ఆగస్టు 24, ప్రభాతవార్త:



జేఎన్టీయూహెచ్ విడుదల చేసిన మొదటి సంవత్సర రెండవ సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో ప్రియదర్శిని విద్యార్థినులు ప్రతిభ చాటారు. కళాశాలకు చెందిన బి.తేజస్విని 9.7, టి.నందిని 9.5, సిఎస్సి ఎం.భార్గవి 9.1,ఈసిఈ కే తేజస్విని 9 ఏఐ డిఎస్ వై.రిషిక 9సిఎస్సి, ఎం.సాయి ప్రవీణ 8.9 సిఎస్ఎం, కె.దీప్తి 8.9 సిఎస్సి విభాగాలలో సత్తాచాటారు. మొదటి సంవత్సరం రెండు సెమిస్టర్లకు గాను ఎం.భార్గవి 9.4 ఈసీ విభాగం టి.నందిని 9.2, బి.తేజస్వి, 9.1 సిఎస్సి విభాగానికి చెందిన విద్యార్థినులను కళాశాల చైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్‌బాబు అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.గోపాల్, అకడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ, వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# ఐఎన్‌టీయూసీ ఇచ్చిన ప్రతి హామీకి కట్టుబడి ఉంది

**- లాభాల బోనస్ 35శాతం ఇప్పిచ్చేందుకు కృషిచేస్తాం**

**- మణుగూరు ఏరియా గేట్‌మీటింగ్‌లో ఐఎన్‌టీయూసీ జనరల్ సెక్రెటరీ సి.త్యాగరాజన్**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 24 :*



సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఐఎన్‌టీయూసీ ఇచ్చిన ప్రతిహామీకి కట్టుబడి ఉందని ఆయూనియన్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ సి.త్యాగరాజన్ అన్నారు. ఆయన శనివారం మణుగూరు ఏరియా కేపీయూజీ వద్ద జరిగిన గేట్‌మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. మహిళా ఉద్యోగుల భద్రతా, రక్షణపై యాజమాన్యం ఇచ్చిన సర్క్యులర్ ఐఎన్‌టీయూసీ కృషి ఫలితమే అన్నారు. అతిత్వరలోనే సింగరేణి ఉద్యోగులకు లాభాల బోనస్ ఇప్పిస్తామన్నారు. ఇటర్నల్‌ఆడిట్ తర్వాత కోల్‌బెల్ట్ ఎమ్మెల్యేల సమక్షంలో రాష్ట్రముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి లాభాలను ప్రకటిస్తారని అన్నారు. 35శాతం లాభాలవాటా ఇప్పించేందుకు కృషిచేస్తున్నామన్నారు. అన్ని ఓపెన్‌కాస్ట్‌లు, మైన్స్, డిపార్ట్ మెంట్లలో టెక్నీషియన్స్, సూపర్వైజర్ స్టాఫ్ ఖాళీలను పూర్తిచేయి ంచేందుకు కృషిచేస్తున్నామన్నారు. త్వరలోనే కేపీయూజీ మైన్‌లో మ్యాన్‌రైడింగ్ పనులు మొదలవుతాయని, నూతన క్యాంటీన్ నిర్మాణపనులు జరుగుతున్నాయని అన్నారు. తమ కృషిఫలితంగా 82 సర్ఫేస్ మజ్దూర్ పోస్టులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా వైస్‌ప్రెసిడెంట్ వి.కృష్ణంరాజు, బ్రాంచి కార్యదర్శి షబ్బీరుద్దీన్, జయరాజు, శ్రీనివాస్, రామకృష్ణ, సంతోష్‌చరణ్, రాము, శ్యాంవర్మ, రాందాసు, దుర్గాప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికుల సంక్షేమానికి పెద్దపీట

**- మణుగూరు ఏరియా డీజీఎం(పర్సనల్) రమేష్**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 24 :*



సింగరేణి సంస్థ యాజమాన్యం ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని మణుగూరు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్ అన్నారు. ఆయన శనివారం మణుగూరు ఏరియా పీకేఓసీ-2 క్యాంటీన్‌ను సందర్శించి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇటీవల సింగరేణి సీఅండ్ఎండీ మణుగూరు ఏరియాలో పర్యటించి కార్మికులకు మధ్యాహ్నభోజన సమయంలో పెరుగు అందించాలని సూచించారని అన్నారు. ఈ నేపథ్యంలో మధ్యాహ్నభోజనంలో పెరుగు కూడా ఏర్పాటుచేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ ఆఫీసర్ సింగు శ్రీనివాసరావు, ఒంకారిబాపు తదితరులు పాల్గొన్నారు.

## పదవీవిరమణ సన్మానం

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 24 :*



ఈ నెల 31న పదవీవిరమణ పొందుతున్న కార్పొరేట్ జీఎం(సీఎంసీ) జి.మోహన్‌రెడ్డిని శనివారం మణుగూరు ఏరియా జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలు నందు ఏరియా జీఎం దుర్గం రామచందర్ ఆధ్వర్యంలో ఏరియా అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీకేఓసీ పీవో లక్ష్మిపతిగౌడ్, కేపీయూజీ పీవో వీరభద్రరావు, ఎస్వోటూజీఎం డి.శ్యాంసుందర్, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, డీజీఎం(కేసీహెచ్‌పీ) మధన్‌నాయక్, డీజీఎం(ఫైనాన్స్) అనురాధ, డీజీఎం(ఎస్‌ఎంఎస్) నర్సింహస్వామి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌తో ఎమ్మెల్యే పాయం భేటీ

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 24 :*



జిల్లా కలెక్టర్ జితేష్.వి పాటిల్‌తో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం భేటీ అయ్యారు. పినపాక నియోజకవర్గ సమస్యలు, అభివృద్ధి పనులపై సుధీర్ఘంగా చర్చించారు. అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరినట్లు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు.

## చిన్నారులు.. రాధాకృష్ణులు

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 24 :*



మణుగూరు మండల కేంద్రంలోని ఎక్స్‌లెంట్ హైస్కూలు నందు శనివారం ముందస్తుగా కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నారులు రాధాకృష్ణుల వేషదారణలో అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వర్క్‌షాప్

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 24 :*

మణుగూరు మండల కేంద్రంలోని జడ్పీ కోఎడ్యుకేషన్ హైస్కూలు నందు ఒకేషనల్ విద్యార్థులకు శనివారం వర్క్‌షాప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కంప్యూటర్ కోర్సు అడ్వాంటేజ్, క్రియేషన్‌ఆఫ్‌వెబ్‌సైట్, ఫ్యూచర్ ఆఫర్చునిటీస్ ఇన్ ఐటీ ఇండస్ట్రీస్, క్లౌడ్‌కంప్యూటింగ్ తదితర అంశాలపై వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్‌ఎం జి.నాగశ్రీ, కె.శ్రీకాంత్, నిహారిక, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## వీడ్కోలు సన్మానం

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 24 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ అబ్దుల్ షబ్బీరుద్దీన్ బదిలీపై ఆర్జీ-3 ఏరియాకు వెళుతున్న సందర్భంగా స్థానిక జీఎం కార్యాలయంలో వీడ్కోలు సన్మానోత్సవ కార్యక్రమాన్ని ఏరియా అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏరియా జీఎం దుర్గం రామచందర్, పీకేఓసీ పీవో లక్ష్మిపతిగౌడ్, కేపీయూజీ పీవో వీరభద్రరావు, ఎస్వోటూజీఎం డి.శ్యాంసుందర్, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, డీజీఎం(కేసీహెచ్‌పీ) మధన్‌నాయక్, డీజీఎం(ఫైనాన్స్) అనురాధ, డీజీఎం(ఎస్‌ఎంఎస్) నర్సింహస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టువర్కర్లకు లాభాలవాటా చెల్లించాలి

**- డీజీఎం(కేసీహెచ్‌పీ)కి ఐఎఫ్‌టీయూ వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 24 :*



సింగరేణి కాంట్రాక్టు వర్కర్లకు 10శాతం లాభాలవాటా చెల్లించాలని కోరుతూ ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో శనివారం డీజీఎం(కేసీహెచ్‌పీ) మధన్‌నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎ.మంగీలాల్, సంజీవరావు, భద్రరావు, వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ, నగేష్, వెంకన్న, లింగయ్య, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## మంత్రులను కలిసిన వెలగపల్లి జాన్

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 24 :*



రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఐటీ మంత్రి డి.శ్రీధర్‌బాబు, ఐఎన్‌టీయూసీ సెక్రెటరీ జనరల్, వేజ్‌బోర్డు పర్మినెంట్ మెంబర్, వేజ్‌కమిటీ చైర్మన్ జనక్‌ప్రసాద్‌లను శనివారం హైదరాబాద్‌లో మణుగూరు ఏరియా ఐఎన్‌టీయూసీ మాజీ వైస్‌ప్రెసిడెంట్ వెలగపల్లి జాన్ కలిశారు. మణుగూరు డివిజన్‌లో కార్మికుల సమస్యలపై, కాంట్రాక్టు కార్మికుల జీతాలపెరుగుదల తదితర అంశాలపై మంత్రులకు వివరించినట్లు తెలిపారు.

## పేడే అవకాశం కల్పించాలి

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 24 :*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం కార్యాలయంలో పనిచేసే మజ్దూర్ ఉద్యోగులకు పేడే అవకాశం కల్పించాలని, శ్రమకు తగ్గ వేతనాన్ని అందజేయాలని కోరుతూ ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు శనివారం ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్‌కు వినతిపత్రం అందజేశారు. నాయకులు పవన్‌కుమార్, నాగేశ్వరరావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన సదస్సు

*అశ్వాపురం,ఆగస్టు24,ప్రభాతవార్త.*



ఎన్నికలముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ఎలాంటి షరతులు లేకుండా రాష్ట్ర రైతులందరికి రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆదేశాలమేరకు,పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు సూచనలతో గురువారం పార్టీ మండల నాయకులు తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బేషరతుగా రైతులందరికి రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేయాలని,కుంటి సాకులతో కాలయాపన చేయడం సరికాదని,వరంగల్ రైతు డిక్లరేషన్‌లో 40వేల కోట్ల రూపాయలు రుణమాఫీకి ప్రకటించిన ప్రభుత్వం 18వేల కోట్ల రూపాయలతో సరిపెట్టడం సమంజసం కాదని,రైతు బంధు నిధులనే రుణమాఫీకి వినియోగించినట్లు తెలిపారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పూర్తిస్థాయిలో రైతు రుణమాఫీ చేయకపోతే ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.అనంతరం ఆర్ఐ రాజేశ్వరరావు,మండల వ్యవసాయాధికారి సాయిశంతన్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు.ధర్నాలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్,సీనియర్ నాయకులు కొల్లు మల్లారెడ్డి,జాలె రామకృష్ణారెడ్డి,దైద నారాయణరెడ్డి,కందుల కృష్ణార్జునరావు,మర్రి మల్లారెడ్డి,సూదిరెడ్డి గోపాల కృష్ణారెడ్డి,మేడవరపు సుధీర్,వెన్న అశోక్‌కుమార్ అనేకమంది పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## హోటళ్లలో సివిల్‌సప్లై డీటీ తనిఖీలు

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 24 :*



మణుగూరు మండల కేంద్రంలోని హోటళ్లు, టిఫిన్ సెంటర్లలో సవిల్‌సప్లై డీటీ శివకుమార్ శనివారం తనిఖీలు నిర్వహించారు. హోటళ్లు, టిఫిన్ సెంటర్లలో తయారుచేస్తున్న పదార్థాలను పరిశీలించారు. పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, వినియోగదారులకు నాణ్యమైన ఆహారం అందజేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సివిల్‌సప్లై సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొత్తవ్యక్తులు వస్తే సమాచారం అందించాలి

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 24 :*

మండలంలోని వలస ఆదివాసీ గ్రామం సర్వాయిగుంపులో శనివారం మణుగూరు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో కార్డెన్‌సెర్చ్ నిర్వహించారు. గ్రామంలోని అందరి వివరాలు సేకరించారు. అనంతరం సీఐ సతీష్‌కుమార్ మాట్లాడుతూ.. గ్రామంలోకి కొత్తవ్యక్తులు ఎవరైనా వస్తే వెంటనే సమాచారం అందించాలని అన్నారు. ఏమైనా సమస్యలుంటే తమకు తెలియజేయాలని, వాటిని పరిష్కరించేందుకు కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మేడా ప్రసాద్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నరోగం నయం కోసం వస్తే కొత్తరోగం అంటుకునేలా ఉంది

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

ఇల్లెందు ప్రభుత్వ వైద్యశాలకు రోగం వచ్చిందని నయం కోసం వస్తే వైద్యశాలలో నెలకొని ఉన్న పరిస్థితుల దృష్ట్యా కొత్త రోగంతో రోగి బయటకు వెళ్లాల్సిన దుస్థితి నెలకొందని సిపిఎం మండల కార్యదర్శి అబ్దుల్ నభి అన్నారు. ఈ మేరకు శనివారం ఇల్లెందు ప్రభుత్వ వైద్యశాలలో నెలకొని ఉన్న, అపరిష్కృతంగా ఉన్న సమస్యలను వెంటనే పరిశీలించాలని వైద్యుడికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వైద్యశాలలో డ్రైనేజీ నుంచి వచ్చే దుర్గందంతో రోగులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత నెలలో పార్టీ ఆధ్వర్యంలో వైద్యశాలలో ఉన్న సమస్యలపై అధ్యయనం చేసి సమస్యలను గుర్తించి పరిష్కరించాలని వైద్యశాల అధికారికి వినతి పత్రం అందించనప్పటికీ ఫలితం లేదని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ సైతం



ఆసుపత్రిని పరిశీలించారని ఐనప్పటికీ ఎటువంటి మార్పు లేదని పేర్కొన్నారు. వైద్యశాలకు వచ్చే రోగుల పట్ల సిబ్బంది తీరు బాగాలేదని రోగులను చీదరించుకుంటూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. వైద్యశాలలో డెంగ్యూ, ప్లెట్‌లేట్స్, చికెన్ గున్యాలను పరీక్షించే పరికరాలు సైతం అందుబాటులో లేవని అన్నారు. అంతే కాకుండా వైద్యశాలలో వైద్యులు, సిబ్బంది, ల్యాబ్‌టెక్నీషియన్ పోస్టల సైతం ఖాళీగా ఉన్నాయని వాటిని వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. 100 పడకల వైద్యశాల పరిస్థితి ఇలా ఉంటే ఏజెన్సీ ప్రాంతాలలో ఉండే ప్రాథమిక వైద్యశాలల పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఏజెన్సీ ప్రజల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకుని వైద్యశాలలో మెరుగైన వైద్యం అందించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో పేద ప్రజలు ప్రయివేటు వైద్యశాలలకు వెళ్తూ రూ.వేలకు వేలు ఖర్చు చేస్తూ ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాళ్లూరి కృష్ణ, ఆలేటి కిరణ్, మన్యం మోహన్‌రావు, మునిగంటి లక్ష్మి, తాళ్లూరి పద్మ, మహమూద్, వెంకన్న, సత్యనారాయణ, మన్యం మమత, కోటమ్మ, పంజ పద్మ, నాగమణి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.




## పిచ్చిమొక్కలు దోమలకు ఆవాసాలుగా మారుతాయి

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:




ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఫలితంగా విషజ్వరాలకు కారణమైతున్న దోమల నుంచి విముక్తి పొందవచ్చని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల రామలింగేశ్వర్‌రావు అన్నారు. శనివారం కళాశాల ఆవరణలోని పిచ్చిమొక్కలను ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శుభ్రం చేశారు. ఈ సందర్భంగా కళాశాలలో ప్రమాదకరంగా మారిన పిచ్చిమొక్కలను చెత్తాచెదారాన్ని తొలగించారు. అనంతరం ఆయన మట్లాడుతూ మనం నివసించే ప్రదేశాల ఆవరణ మొత్తం ఎటువంటి అపరిశుభ్రతకు ఆస్కారం లేకుండా చూసుకోవాలని అన్నారు. ఆరోగ్యంకు మించిన సంపద లేదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ తోర్త్ జాన్, విలియ ప్రసాద్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## షతరులు లేకుండా రుణమాఫీ చేయాలి

గుండాల, ప్రభాతవార్త:



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఎటువంటి షరతులు లేకుండా రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని అఖిల భారత రైతుకూలీ సంఘం జిల్లా నాయకులు, గుండాల మాజీ సర్పంచ్ కొమరం సీతారాములు డిమాండ్ చేశారు. ఈ మేరకు గుండాల మండల యాపలగడ్డలో ఏర్పాటు చేసిన సమావేశలంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం కాకుండా నేడు రేషన్ కార్డును ప్రామానికంగా చూపించడంతో పాటు రేషన్‌కార్డులో నలుగురు ఉంటే కేవలం ఒక్కరికి మాత్రమే రుణమాఫీ వర్తిసుందంటూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆంక్షలను ఎత్తివేసి రూ.2లక్షలు ఉన్న ప్రతి రైతుకు రుణమాఫీని వర్తింప చేయాలని అన్నారు. ఈ సమావేశంలో సంఘం మండల అధ్యక్షుడు బచ్చల సారన్న, పెండకట్ల పెంటన్న, కల్తీ మల్లన్న, వజ్జ ఎర్రయ్య, ఈసం మంగయ్య, పాయం ఎల్లన్న, పూనెం నరసన్న, గుండాల మాజీ ఉపసర్పంచ్ మానాల ఉపేందర్, కల్తీ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు కార్మికులకు లాబాల్లో వాటాను చెల్లించాలి

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు సైతం లాభాల్లో వాటాను చెల్లించాలని సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం ఇఫ్టూ రాష్ట్ర అధ్యక్షుడు యాకూబ్‌షావలి డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సోలార్ ప్రాజెక్టు వద్ద కాంట్రాక్టు కార్మికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి లాభాల్లో కీలక భూమిక పోషిస్తూ సంస్థ అభివృద్ధిలో కీలక పాత్రులుగా మారుతున్న కాంట్రాక్టు కార్మికులను ప్రభుత్వం, సంస్థ విస్మరిస్తుందని అన్నారు. సింగరేణిలో పనిచేస్తున్న ఒక్క పర్మినెంట్ ఉద్యోగి వేతనంతో 10 కాంట్రాక్టు కార్మికుల వేతనంతో సమానమన్నారు. కనీస వేతనాలను సైతం అందించక సంస్థ లాభాల్లో సైతం కార్మికులకు వాటాను చెల్లించక కార్మికులను మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కార్మికులకు కనీస వేతనంతో పాటుగా ఈ సంవత్సరం ప్రకటించే లాభాల వాటాలో కాంట్రాక్టు కార్మికులకు సైతం లాభాల్లో వాటాను చెల్లించాలని అన్నారు. ఈ సమావేశంలో ఇఫ్టూ ఏరియా అధ్యక్షుడు పాయం వెంకన్న, మూడ్ సంజీవ్, రామకృష్ణ, హమీద్, వి.రమేశ్ తదితరులు పాల్గొన్నారు.




## వైద్యంపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు : జీఎం

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:



సింగరేణి వైద్యశాలకు వైద్యం కోసం వచ్చే కార్మికులు, వారి కుటుంబ సభ్యుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఇల్లెందు ఏరియా జీఎం జాన్.ఆనంద్ అన్నారు. ఈ మేరకు శనివారం ఏరియా సింగరేణి వైద్యశాలను ఆకస్మికంగా తనికీ చేశారు. ఈ సందర్భంగా వైద్యశాలలో వైద్యం కోసం వచ్చిన వారితో నేరుగా మాట్లాడుతూ అందుతున్న వైద్యం, సౌకర్యాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో సీజనల్ వ్యాధులతో అనేక మంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వైద్యులు, సిబ్బంది వైద్యం అందించే సమయంలో శరీర ఉష్ణోగ్రతలను తప్పని సరిగా పరిశీలించాలని అవసరమైన పరీక్షలను నిర్వహించి వైద్యం అందించాలని సూచించారు. అంతే కాకుండా వైద్యం కొసం వచ్చే వారితో ఆప్యాయంగా పలకరిస్తూ రోగిలోని భయాన్ని పోగెట్టేందుకు ప్రయత్నించాలని తెలిపారు. వైద్యశాలలో ఏమైనా సమస్యలు ఉంటే దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ జీవి.మోహన్‌రావు, సెక్యూరిటీ అధికారి అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ములకపాడు పంచాయతీలో పారిశుద్ధ్య పనులు ముమ్మరం

**-ప్రధాన రహదారిపై గుంటలను పూడ్చిన పంచాయతీ అధికారులు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలంలోని ములకపాడు గ్రామపంచాయతీ పరిధిలో ములకపాడు గ్రామం వద్ద గ్రామపంచాయతీ అధికారలు శనివారం పారిశుద్ధ్య పనులను ముమ్మర పరిచారు. గత కొన్ని రోజులుగా ప్రధాన రహదారి పక్కనే ఉన్న కల్వర్టుల వద్ద చెత్తాచెదారం పేరుకుపోయి దుర్వాసర రావడంతో సమస్యను పరిశీలించిన అధికారులు నష్టనివారణ చర్యలు చేపట్టారు. దుమ్ముగూడెం ఎంపీవో రామకృష్ణ ఆధ్వర్యంలో కల్వర్టుల వద్ద పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని జేసీబీ సహాయంతో తొలగించారు. ములకపాడు ప్రధాన రహదారిపై ఉన్న గుంతలను మట్టితో పూడ్చారు. తరుచూ గుంటల్లో వాహనదారులు కింద పడి గాయాల పాలు అవుతుండడంతో అధికారులు చర్యలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి రాధాకృష్ణ, పలువురు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ ప్యూరిఫికేషన్ ఫోరంను ప్రారంభిచిన ఎమ్మెల్యే


ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:



ఇల్లెందు పట్టణంలో డిగ్నిటీ ఆల్కలిన్ వాటర్ ప్యూరిఫికేషన్ షోరూంను ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం తాగునీరు పూర్తి స్థాయిలో శుద్ధికాని తరుణంలో అనేక జబ్బులు వస్తున్నాయని తెలిపారు. ఈ క్రమంలో ప్రజలు శుద్ధ జలం తాగేందుకు ప్రయత్నిస్తున్నారని ఈ క్రమంలో ఇల్లెందులో తక్కువ ధరకే డిగ్నిటీ ఆల్కలిన్ వాటర్ ప్యూరిఫికేషన్ అందుబాటులోకి రావడం సంతోషకరమన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే ధరలలో ఈ పరికరాలను అందించనున్నట్లు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇల్లెందు పురపాలక ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు, ఎండి.శ్రీదర్‌రెడ్డి, మార్కెటింగ్ మేనేజర్ ధారవత్ మోహన్‌నాయక్, కౌన్సిలర్లు అంకెపాక నవీన్, వారా రవి, షోరూం యజమాని ఆర్మీ రవి తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ సహకార సంఘం కార్యదర్శి సస్పెన్షన్

ఇల్లెందు, ప్రభతవార్త:



ఇల్లెందు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఇల్లెందు కార్యదర్శి జి.హరిప్రసాద్‌ను సెస్పెండ్ చేస్తూ జిల్లా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం జిల్లా అధికారి ఖుర్షీద్ ఉత్తర్వ్యాలను జారీ చేశారు. ఈ మేరకు శనివారం స్థానిక ఇల్లెందు కార్యాలయంలో విచారణ అనంతరం ఆయన మాట్లాడుతూ సహకార సంఘంనకు సంబందించి 70 ఎరువల బస్తాలకు సంబందించి రైతులకు కాకుండా ఇతరులకు విక్రయించిన విషయంలో ప్రాథమిక విచారణలో రుజువని తేలినందిన కార్యదర్శి జి.హరిప్రసాద్‌ను విదుల నుంచి తొలగిస్తూ తాత్కాలిక కార్యదర్శిగా స్టాఫ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న హీరాలాల్‌ను నియమిస్తున్నట్లు తెలిపారు.

# రాష్ట్ర స్థాయిలో సత్తుపల్లి డిపోకి అవార్డు

## మంత్రి పొన్నం చేతుల మీదుగా రూ.3లక్షలు చెక్కు అందుకున్న డిఎం



*సత్తుపల్లి, ఆగస్టు 24, ప్రభాతవార్త:*

2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రగతి చక్ర అవార్డుల్లో భాగంగా రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన సత్తుపల్లి డిపో మొదటి స్థానం దక్కించుకుంది. ప్రతి సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం ప్రగతి చక్ర అవార్డులను టిఎస్.ఆర్టీసి యాజమాన్యం అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన డిపోలను ఈ అవార్డులకు ఎంపిక చేస్తుంది. దీనిలో భాగంగా ఈ ఆర్థిక సంవత్సరం సత్తుపల్లి డిపో మొదటి స్థానంలో నిలవడంతో శనివారం హైదరాబాదురలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మరియు ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ చేతుల మీదుగా డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మికి రూ. 3 లక్షల చెక్‌ను మరియు కప్‌ను అందజేయడం జరిగింది. గత ఏడాది కూడా రాష్ట్ర స్థాయిలో సత్తుపల్లి డిపో రెండవ బహుమతి అందుకోగా, ఈ సారి సత్తుపల్లి డిపో మరింత శ్రమించి రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానానికి చేరుకొని సత్తుపల్లి డిపోకు రాష్ట్ర స్థాయిలో పేరు ప్రఖ్యాతలు సాధించి పెట్టింది. రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో డిపోకి అవార్డులు రావడానికి కృషి చేసిన ఉద్యోగులందరికీ ఈ సందర్భంగా డిపో మేనేజర్ యు, రాజ్యలక్ష్మి కృతజ్ఞతలు తెలియజేశారు. అదే విధంగా డిపోలో పని చేస్తున్న ఇద్దరు ప్రైవేటు డ్రైవర్లు సిహెచ్ కిషోర్, కె. రాంబాబులను ఉత్తమ డ్రైవర్లుగా ఎంపిక చేసి వారికి అవార్డులు అందించి అభినందించారు. సత్తుపల్లి డిపో గత రెండు సంవత్సరాలుగా రాష్ట్ర స్థాయిలో అవార్డులు పొందడం పట్ల అధికారులు, ఉద్యోగులు,డిపో సిబ్బంది ఆనందం వ్యక్తం చేశారు.

# ఆదివాసి కార్యదర్శి నాగరాజు అక్రమ అరెస్ట్‌ను ఖండించాలి

## ఆదివాసి సంఘాల జేసీ ఉమ్మడి గుండాల



*ఆళ్లపల్లి అగష్టు 24 ప్రభాతవార్త:*

మండలకేంద్రంలో ఈ నెల 21 వ తారీఖున జరిగిన ఏసీబి దాడుల్లో మర్కోడు పంచాయితీ కార్యాదర్శి తాటి నాగరాజు అక్రమ అరెస్ట్‌ను కండించాలన్నారు. శనివారం ఆళ్లపల్లి బస్టాండు సెంటర్లో ఆదివాసి సంఘాల జేఏసీ ఉమ్మడి గుండాల తుడుందెబ్బ రాష్ట్రకో కన్వీనర్లు కొడెం వెంకటేశ్వర్లు,ముక్తి రాజు,ఆదివాసి ఐకాస రాష్ట్ర కన్వీనర్ రామకృష్ణ ఆద్వర్యంలో నిరసనలు తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూ ఈ నెల 21 వ తారీఖున మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ఏసీబి దాడుల్లో మర్కోడు పంచాయితీ కార్యదర్శిగా తాటి నాగరాజు విదులు నిర్వహిస్తున్మ ఆదివాసి ఉద్యోగి పై పాలక మండలి ఎంపీఓ మద్య లావదేవిల సమస్యలపై రాజకీయ కక్ష్యాసాదింపులుగా పంచాయితీ కార్యదర్శిని ఇరికించారని వారన్నారు. ఏఏసీబి అధికారులు అవినీతి అధికారులను పట్టుకోవడంలో మా ఆదివాసి సంఘాలు కూడ సంతోషమేనని కాని అవినీతి చేయని ఆదివాసి ఉద్యోగి పంచాయితీ కార్యదర్శి తాటి నాగరాజును రాజకీయ కక్ష్యా సాదింపులుగా ఇరికించారని దీనిపై ఏసీబి అధికారులు పూర్తి విచారణ చేబట్టాలని అతని కుటుంబానికి న్యాయం చేయాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఆదివాసి ఉద్యోగులు మచ్చలేని ఉద్యోగులగా పని చేశారని ఎక్కడ లంచం తీసుకుంటూ పట్టుపడలేదని వారన్నారు.మండలంలో మర్కోడు పంచాయితీ కార్యదర్శిగా విధులుని ర్వహిస్తున్న తాటి నాగరాజు పంచాయితీలోనే ప్రజల ఆదారన పొందారని అబివృద్ధి విషయంలో ఎనలేని కృషి చేశారని ప్రజలందరితో మమేకమై విధులు నిర్వహిస్తున్నారని కార్యదర్శి నాగరాజు చేసిన అబివృద్ధి పనులపై కలెక్టర్ చేతుల మీదుగా రెండుసార్లు అవార్డులు పొందారని వారన్నారు. రాజకీయ కోణంలో ఎక్కడైన తప్పు జరిగి చేయని తప్పుకి ఏసీబి ధికారుల చేతుల్లో బలియ్యాడని ఏసీబి అధికారులు కార్యదర్శి నాగరాజు విధులు నిర్వహిస్తున్న పంచాయితీ గ్రామాలో ప్రజలతో పూర్తి విచారణ జరిపి అతని కుటుంభానికి న్యాయం చేయా లని ఏసీబి అధికారులను కోరుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయుకులు ధారబోయిన రమేష్, ఆదివాసి మండల అధ్యక్షుడు పాయం రమేష్,గండాల మంల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, తుడుందెబ్బ నాయుకులు రామ్మూర్తి కన్నయ్య శ్రీకాంత్ రవితేజ తదితరులు పాల్గోన్నారు.

# ఐటీసీ విద్యాజ్యోతి పథకం ద్వారా విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ

## -పంపిణీ చేసిన పాయం వెంకటేశ్వర్లు

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*

బూర్గంపహాడ్ మండల పరిధిలోని ఇరవెండి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో పినపాక నియోజకవర్గం శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు, ఐటీసీ విద్యా జ్యోతి పథకం ద్వారా విద్యార్థులకు శనివారం నోటు పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... ఐటీసీ ఈ మండంలో నెలకొని ఉండడడం వలన ఈ పరిశ్రమలో ఎంతోమంది ఉపాధి పొందుతున్నారని అన్నారు. ఐటీసీ ఎస్ఆర్ నిధుల నుంచి మండలంలో అనేక సేవా కార్యరకమాలు చేపట్టడం, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు కాంగ్రెస్ నాయకులు, యువజన నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మంచినీటి పైపులైన్ పనులు ప్రారంభించిన పాయం

*సారపాక, ప్రభాతవార్త :*

సారపాక మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో ఐటీసీ సీఎస్ఆర్ నిధుల నుంచి నిర్మించనున్న మంచినీటి పైపులైన్ నిర్మాణ పనులను శనివారం నియోజకవర్గ శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. సారపాకలోని త్రాగునీటి సమస్యను అధిగమించేందుకు సుమారు రూ.90లక్షల వ్యయంతో ఈ పైపులైన్ నిర్మాణ పనులను చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పీవో, గ్రామపంచాయతీ ప్రత్యేకాధికారి బీ.రాహుల్, ఐటీసీ జనరల్ మేనేజర్ శ్యాంకిరణ్, ఐటీసీ అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ చెంగల్‌రావు, ఐటీసీ అధికారులు, గ్రామపంచాయతీ ఈవో మహేష్, ఐటీసీ గుర్తింపు సంఘాల యూనియన్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ పినపాక నియోజకవర్గం బీ.బ్లాక్ మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






# భాటన్న నగర్ గొత్తికోయ గుంపును సందర్శించిన డీఎస్పి

*ఆళ్లపల్లి అగష్టు 24 ప్రభాతవార్త:*



మండల పరిదిలోని ఆదివాసి గొత్తి కోయ భాటన్న నగర్ గ్రామాన్ని డీఎస్పి చంద్రబాబు,సిఐ సురేష్ సందర్శించారు. శనివారం భాటన్న నగర్ గ్రామంలో గొత్తి కోయ వారి కుటుంభాలతో మమేకమై వారి ఆరోగ్యపరిస్థితులను స్థితిగతులను అడిగి తెలసుకున్నారు.చిన్నపిల్లలని పనులల్లో పెట్టకుండా చదివించాలని ప్రభుత్వ పాఠశాలతో అన్ని వసతులు ఉన్నాయని విద్య నేర్పించడం వలన మీ పిల్లలు మంచి భవిష్యత్తు ఉంటుందని కోత్త వారు ఎవరైన తారస పడితే పోలీస్ వారికి వెంటనే సమాచారం ఇవ్వాలని వారికి సహకరిస్తే కఠీనమైన శిక్షలు ఉంటాయని చెడు అలవాట్లకు భానిస కావద్దని మీరు మంచి పనులు చేసుకుంటు జీవనం కొనసాగించాలని మీకు అన్ని విదాలుగా పోలీస్ సహకారం ఉంటుందని వారన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఐ రతీష్ పోలీస్ సిబ్బంది పాల్గోన్నారు.

# రామచంద్ర డిగ్రీ కాలేజీని అభివృద్ధి చేయండి

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఆగష్టు 24 - ప్రభాతవార్త:*



అడ్మీషన్లు లేక మూతపడటానికి సిద్ధంగా ఉన్న శిథిలావస్థలో ఉన్న శ్రీరామచంద్ర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ , పీజీ కళాశాలలను అభివృద్ధి చేయాలని తెలంగాణ ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ, యువజన, విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటా శివశంకర్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో చరిత్ర కలిగిన కళాశాలను కొన్ని రాజకీయ కుట్రలతో నాశనం చేస్తున్నారని, కొత్తగూడెం నడిబొడ్డులో ప్రైవేట్ కాలేజీలకు ధీటుగా నడవాలంటే డాక్టర్ చిన్నప్పయ్య లాంటి ప్రిన్సిపాల్ ఇంచార్జి ప్రిన్సిపాల్‌గా ఉండాలని ఇక్కడ రాజకీయాలను కులమతాలను చూడకుండా కళాశాలను అభివృద్ధి చేసే యంగ్ డైనమిక్ ప్రిన్సిపాల్ కావాలని అది డాక్టర్ చిన్నప్పయ్యతోనే సాధ్యమదువుతుందని అన్నారు.

# లిటిల్‌ఫ్లవర్స్ విద్యాసంస్థల్లో ముందస్తు కృష్ణా జన్మాష్టమి వేడుకలు

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

లిటిల్‌ఫ్లవర్స్ విద్యాసంస్థల్లో డైరెక్టర్స్ మాగంటి ప్రసాద్, మాగంటి రమేష్‌బాబుల ఆధ్వర్యంలో ముందస్తు శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా విద్యార్థిని, విద్యార్థులు వివిధ వేష ధార ణలతో అలరించారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులు తమ నృత్యా లతో పాఠశాల ఆవరణాన్ని అలరించారు. పాఠశాల ఆవరణం మొత్తంను ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థుల చేత ఉట్టికొట్టుట కార్యక్రమం నిర్వహించారు. ఉట్టికొట్టడం చూసిన విద్యార్థుల తల్లిదండ్రులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కో.డైరెక్టర్ మాగంటి సాయిసూర్య, విద్యార్థిని, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఓపెన్ సూనకల్ సొసైటీ పోస్టర్ విడుదల

**వైరా, ఆగస్ట్24,ప్రభాతవార్త:** స్థానిక ఠాగూర్ విద్యాసంస్థల ఆధ్వర్యంలోని క్రాంతి జూనియర్ కళాశాలలోని ఓపెన్ స్కూల్ సొసైటీ గోడపత్రికను మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, కమీషనర్ వేణు స్థానిక ఎస్సై వంశీ భాగ్యరాజ్ గోడపత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా చదువు మధ్యలో మానేసిన వారు మహిళలకు పలురకాల వృత్తుల్లో వ్యాపార రంగంలో ఉన్నవారికి ఉద్యోగులకు ఈ విధానం చాలా ఉపయోగకరమని అన్నారు. స్థానికంగా క్రాంతి జూనియర్ కళాశాలలో ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్, అసిస్టెంట్ కోఆర్డినేటర్ కృష్ణారావు, పొదిలి హరినాథ్ తదితరులు పాల్గొన్నారు. ఆసక్తి ఉన్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సందేహాలకు 9440504644, 9014584714, 9948707632, 6281106157 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.



## ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాతను కలిసి శుభాకాంక్షలు తెలిపిన గ్రంధి ప్రవీణ్

**వైరా, ఆగస్ట్24,ప్రభాతవార్త:** తెలంగాణ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాతను వైరాకు చెందిన యువజన కాంగ్రేస్ నాయకుడు గ్రంధి ప్రవీణ్‌కుమార్ హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపారు. కాల్వ సుజాత ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత గ్రంధి ప్రవీణ్‌కుమార్ ఆమెను తొలిసారి కలిసి శుభాకాంక్షలు తెలపడంతో పాటు ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కకు, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డితో పాటు, వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్, ఇతరర మంత్రివర్గానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.



## కారేపల్లి ,మాదారంకు డబుల్ రోడ్డు నిర్మించాలి

**కారేపల్లి, ఆగస్టై 24, ప్రభాతవార్త :**

కారేపల్లి మండల కేంద్రం నుండి మాదారం వరకు డబుల్ రోడ్డు నిర్మించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు గణపారపు లక్ష్మీనారాయణ శనివారం పేర్కొన్నారు. కారేపల్లి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.... కారేపల్లి నుండి పేరుపల్లి వైపు నిర్మించిన రోడ్డు అంత గుంతల మయమై రాకపోకలకు ఇబ్బందికరంగా మారిందన్నారు. ఈ రోడ్డు కోసం ఇటీవల రూ. 1 కోటీ 4లక్షలు నిధులు విడుదలైయ్యాయని ,ఆ నిధులతో మరమ్మత్తులు చేయించడం వల్ల ఉపయోగం ఉండదన్నారు. ఇప్పుడు ఉన్న రోడ్డు గుంతలమయమై, కంకరతేలి ఉండడంతో ఎన్నో వాహన ప్రమాదాలు జరుగుతున్నాయని, అంతే కాక ఎదురుగా వచ్చే వాహనాలు, ఇటు నుండి వెళ్ళే వాహనాలు రెండు వెళ్ళడానికి ఇబ్బందికరంగా ఉంటుందన్నారు. అధికారులు స్పందించి కారేపల్లి నుండి మాదారం వరకు 9కిలోమీటర్ల మేర డబుల్ రోడ్డు నిర్మిస్తే రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మరో సీనియర్ కాంగ్రెష్ నాయకుడు సముద్రాల వీరన్న, పాల్గొన్నారు.

# మధర్‌తెరిసా అవార్డుకు ఎంపికైన జర్నలిస్ట్ బాబురావు





**కొణిజర్ల, ఆగస్టు 24, ప్రభాతవార్త:** విశ్వమాత నోబెల్ బహుమతి గ్రహిత మధర్ తెరిసా సేవ రత్న జాతీయ అవార్డుకు ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం సింగరాయిపాలెం గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ మోటపోతుల బాబురావు ఎంపికైనట్లు శనివారం తెలిపారు. గత 24సంవత్సరాలుగా పాత్రికేయ వృత్తిలో కొనసాగుతూ నీతి నిజాయితీతో నిబద్దతతో పనిచేయడంతో పాటు సమాజంలోని పలు సేవా కార్యక్రమాలు నిర్వహణ పట్ల గుర్తించినటువంటి ఇంటర్నేషనల్ యూఎస్‌ఏ, ఇండియా సంయుక్త యూనివర్సిటీల ఆధ్వర్యంలో జాతీయ అవార్డును అందించనున్నట్లు ఆయన తెలిపారు. జర్నలిస్టుగా ప్రజా సమస్యలపై అనేక వార్తా కథనాలు రాసి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ పథకాలతో పాటు ప్రజలకు పథకాలు చేరువచ్చే విధంగా వార్త కథనాలు రాసి అనేక మంది ప్రశంసలు అందుకున్నానని చెప్పారు. అదే విధంగా సమాజంలో తమకున్న శక్తి మేర దేవుడు ఇచ్చినటువంటి అవకాశంతో నిరుపేద వృద్దులకు వికలాంగులకు అంద విద్యార్థులకు మానసిక వికలాంగులకు నిరుపేద విద్యార్థులకు అనేకమైనటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించి చేయూత సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ వారి సహకారంతో ఈ అవార్డుకు ఎంపిక కావటం తమకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని ఆనందాన్ని వ్యక్తపరిచారు. గతంలో కూడా తన సేవా కార్యక్రమాలు గుర్తించి మాజీ రాష్ట్రపతి స్వర్గీయ ఏపీజే అబ్దుల్ కలాం జాతీయ అవార్డును పొందడం జరిగిందని, మరళ మధర్‌తెరిసా జాతీయ అవార్డు అందించటం తమ పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని చెప్పారు. ఇట్టి అవార్డును ఆగస్టు 26న ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో పబ్లిక్ లైబ్రరీ బీవీకే కాలేజ్ ద్వారకానగర్‌లో మధ్యాహ్నం 2గంటలకు జరగనున్నటువంటి సన్మాన , సత్కార కార్యక్రమంలో ఈ అవార్డును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్త్రీ శిశు గిరిజన శాఖ మంత్రివర్యులు గుమ్మడి సంధ్యారాణి, విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు, ఎచ్చెర్ల శాసనసభ్యులు ఎన్ ఈశ్వరరావుతో పాటు చేయూత సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఫౌండర్ చైర్మన్ డా॥ వైఎస్ చిన్నారావు, ప్రముఖ సుప్రీం కోర్టు న్యాయవాది కే అరుణ్‌కుమార్‌తో పాటు డేవ్ స్ప్రేయింగ్ ఇంటర్నేషనల్ యూఎస్‌ఏ ఇండియా సంయుక్త యూనివర్శిటీల ఆధ్వర్యంలో అందుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ.... మారుమూల ప్రాంతమైన కొణిజర్ల మండలం సింగరాయిపాలెం గ్రామంలో నిరుపేద కుటుంబంలో జన్మించి ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొని అంచలంచెలుగా పాత్రికేయ వృత్తిలో కొనసాగుతూ సమాజంలో తమకున్న శక్తి మేర అనేకమైనటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు సాగుతున్న తరుణంలో సామాన్యుడైన నాకు ఇటువంటి గొప్ప మానవతామూర్తులు సమాజంలో ఎంతో ప్రాముఖ్యత కలిగినటువంటి మహానీయులు పేరు మీద వారి యొక్క స్ఫూర్తితో జాతీయ అవార్డులు రావడం తమకెంతో ఆనందాన్ని కలిగించిందని చెప్పారు. ఈ గౌరవాలను ఈ అవార్డులను నా తల్లిదండ్రులకు తాము ఈ స్థాయికి రావడానికి వెన్నుదన్నుగా నిలిచిన నా సతీమణి జ్యోతికి నేను పుట్టిన గ్రామానికి అంకితం ఇస్తున్నట్లు తెలిపారు. ఈ అవార్డులతో నా బాధ్యత మరింత పెరిగిందని రానున్న కాలంలో సమాజంలో మంచి కార్యక్రమాలు నిర్వహించి ముందుకు సాగుతామని తమకు అవార్డు రావడానికి సహకరించి తోడ్పాటునందించిన నా శ్రేయోభిలాషులకు, బంధువులకు, మిత్రులకు, స్నేహితులకు,పురప్రముఖులకు నాకు సహకరించిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నట్లు బాబురావు వెల్లడించారు.




## సీనియర్లను గుర్తించండి... కాంగ్రెస్‌ను కాపాడండి

**- పార్టీ భవిష్యత్తును ఆలోచించండి - సీనియర్ల మనోవేదన**



**కారేపలి, ఆగస్టు 24, ప్రభాతవార్త** అధికారంతో సంబంధం లేకుండా పార్టీని అంటిపెట్టుకొని జెండా మోసిన కార్యకర్తలకు న్యాయం జరగడం లేదని కారేపల్లి మండల సీనియనర్ కాంగ్రెస్ నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భజన బృందాలకు మాత్రమే ప్రాముఖ్యత కల్పిస్తున్నారని పేర్కొంటూ శనివారం సీనియర్ కాంగ్రెస్ నాయకులు కారేపల్లిలోని వైఎస్ఎన్ గార్డెన్‌లో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.... ఎన్నికలలో ఎమ్మెల్యేను ఓడించాలని పనిచేసిన వారే నేడు ఎమ్మెల్యే వెంట ఉన్నారన్నారు. ఎమ్మెల్యేను వక్ర భాష్యం పట్టించి తమ పబ్బం గడుపుకుంటున్నారని, పార్టీ కార్యక్రమాలకు సైతం సీనియర్ కాంగ్రెస్ నాయకులకు సమాచారం ఇవ్వడమే కరువైందన్నారు. తాము పని చేసిన పార్టీలను భ్రష్టు పట్టించి కాంగ్రెష్ అధికారంలోకి రాగానే వలసలతో వచ్చిన నాయకులు కాంగ్రెస్‌కు న్యాయం చేయలేరన్నారు. కష్టపడి భుజాన జెండా వేసుకొని అధికారమైన, ప్రతిపక్షమైన సంబంధం లేకుండా ఎండనక, వాననక పనిచేసిన కార్యకర్తలకు సరైన గుర్తింపు లక్ష్యమే ఈ సమావేశం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. భజన బృందానికే అభివృద్ధి పనులు సైతం ఇస్తున్నారని ఇది సీనియర్ కాంగ్రెస్ నాయకులకు ఇబ్బందికరంగా మారిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన రుణమాఫీని గ్రామాలలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాత్రమే ప్రచారం చేస్తున్నారని,. పార్టీలు మారి వచ్చిన వారు ప్రచారం చేయడం లేదన్నారు. సీనియర్లను గుర్తించి కాంగ్రెస్ పార్టీని కాపాడాలని మాత్రమే ఈ సమావేశం నిర్వహించామని పార్టీకి వ్యతిరేకంగా కాదని వ్యాఖ్యానించారు. పార్టీ అధికారంలో ఉన్నా, లేకున్నా, తాము తిన్నా, తినకున్నా కేవలం పార్టీనే నమ్ముకుని, కష్టపడి జెండాలు మోసామని, ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొన్నామన్నారు. అయితే కాంగ్రెస్ పార్టీ గెలవగానే మొదట, నుండి కాంగ్రెస్ గెలుపు కోసం కష్టపడ్డ నాయకులను, కార్యకర్తలను కాకుండా ఇతర పార్టీల నుండి కాంగ్రెస్‌లోకి వచ్చిన నాయకులు పెత్తనం చెలాయిస్తున్నారని, వైరా ఎమ్మెల్యే సైతం ఈ విషయాన్ని గమనించాలన్నారు. తాము ఎమ్మెల్యేకు వ్యతిరేకం కాదని, అయితే ఈ విషయాలన్నీ ఎమ్మెల్యేకు తెలియాలని సమావేశం ఏర్పాటు చేశామన్నారు. గతంలో బీఆర్ఎస్ అభ్యర్ధి గెలుపు కో7సం కృషి చేసినవారు నేడు కాంగ్రెస్‌లో చేరి అప్పుడు తమ మాటే నెగ్గించుకొని, ఇప్పుడూ తమ మాటే నెగ్గించుకోవాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో పరిస్థితులు ఇదే విధంగా కొనసాగితే కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తు ప్రమాదకరంగా మారే అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో దారావత్ భద్రూనాయక్, పాటి నర్సయ్య, సట్టు వీరభద్రం, అనంతరామయ్య, గడ్డం వెంకటేశ్వర్లు, గమిడి నర్సింహారావు, రాందాస్, చాగంటి చిన్న, షబ్బీర్, సర్దార్, చాంద్‌పాషా, ఓం ప్రకాష్‌బూబ్, ఈదర చలపతి, గణపారపు లక్ష్మీనారాయణ, రాములు, పద్మ, ఆంకి, గాంధీ, భూక్యా తారచంద్, బాబురావు, లోకేశ్మనరసు, చక్రధర్, ఎదలపల్లి వీరభద్రం, సముద్రాల వీరన్న, మధ్యల లింగయ్య, పులి వీరన్న, ఎండి మదీన్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీని సందర్శించిన జాయింట్ కలెక్టర్

**వంట గదులను పరిశీలించిన మధుసూదన్ నాయక్**

**విద్యార్థులతో పలు అంశాలపై సమీక్ష**

**కారేపల్లి, ఆగస్టు 24, ప్రభాతవార్త:** ఖమ్మం జిల్లా జాయింట్ కలెక్టర్ మధుసూదన్ నాయక్ శనివారం కారేపల్లి మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలల సందర్శించారు. ఈ సందర్బంగా 10వ తరగతి విద్యార్థులకు పలు సూచనలు చేసి, పరిసరాలు పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు వడ్డిస్తున్న బియ్యాన్ని పరిశీలించారు. వంట గదిలోని సామాన్లను నిశితంగా పరిశీలించి, వండిన ఆహార పదార్ధాలను తనిఖీ చేశారు. పరిసరాలను నిశజతంగా పరిశీలించి పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. విద్యార్థులతో మాట్లాడుతూ పాఠశా లలోని మౌలిక వసతులపై ఆరా తీశారు. విద్యార్థులను బోర్డులపై రాయించి వారితో పలు అంశాలపై చర్చించారు. జాయింట్ కలెక్టర్ వెంట వీరి వెంట మండల తహశీల్దార్ సంపత్‌కుమార్, గిర్దవర్ నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.



# కల్లూరు మండలంలో ఉధృతంగా వ్యాప్తి చెందుతున్న విషజ్వరాలు




**కల్లూరు మండలంలో ఉధృతంగా వ్యాప్తి చెందుతున్న విషజ్వరాలు**

**- పడకేసిన పల్లెలు.. పడకేసిన పారిశుద్ధ్యం..**

**- పట్టించుకోని స్పెషలాఫీసర్లు**

**- నిధుల్లేవంటున్న గ్రామపంచాయితీ సెక్రటరీలు...**

*కల్లూరు, ఆగస్టు 24, ప్రభాతవార్త*

కల్లూరు మండలంలో విషజ్వరాలు ఉధృతంగా వ్యాపిస్తున్నాయి. ప్రతి ఇంట్లోనూ ఇద్దరు లేదా ముగ్గురు జ్వరాల బారిన పడి మూలుగుతున్నారు. వైరల్ టైఫాయిడ్, డెంగ్యూ లక్షణాలతో అనేక ఇబ్బందులు పడుతున్నారు. వైరల్ ఫీవర్ వచ్చిన వారు కీళ్ళ నొప్పులు, ఒంటి నొప్పులతో ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. వర్షాలు మొదలైన నాటినుండి కనీసం బ్లీచింగ్ గాని, ఫాగింగ్ గాని ఇప్పటి వరకు చేయని గ్రామపంచాయితీలు ఉన్నాయని, గ్రామ పంచాయితీ సిబ్బంది గాని, స్పెషలాఫీసర్ గారి ప్రజలు అడిగిన, నిధుల కొరతతతో ఏమీ చేయలేకపోతున్నామని తప్పించుకుని తిరుగుతున్నారు. పల్లెలలో, వాడలలో, మురిక నీరు తొలగించక, డ్రైనేజీలలో పూడిక తీయక, దోమలు చేరి చిన్న పెద్ద తేడా లేకుండా అందరికీ విషజ్వరాలతో ప్రభుత్వ,ప్రైవేటు దవఖానాలు నిండిపోయి వ్యవసాయ పని రోజులు కావడంతో ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు గురవుతున్నారు. విష జ్వరాలతో ప్రభుత్వ ఆసుపత్రులకు వెళితే సుమారు వారం రోజులు పడుతుంది. తగ్గడానికి ప్రైవేట్ హాస్పటల్‌కు వెళితే ఆర్థికంగా అప్పుల పాలవడం, కనీసం ఇల్లు వెళ్ళే పరిస్థితి లేక ఇబ్బందులకు గురవుతున్నారు. మండలంలో ప్రతి గ్రామంలో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ విషయమై కల్లూరు ఎంపిడిఓ చంద్రశేఖర్‌ను వివరణ కోరగా ఈ సంవత్సరం వర్షాలు ఎక్కువగా ఉన్న కారణంగా, విష జ్వరాలు ఉన్న మాట వాస్తవమేనని, గ్రామ సెక్రటరీలకు సమాచారం అందించామని, గ్రామాల్లో బ్లీచింగ్ పారిశుద్ధ్య పనులు చురుకుగా సాగించాలని, ప్రతి గ్రామపంచాయితీ హెల్త్ క్యాంపులు నిర్వహించాలని ఆరోగ్య శాఖకు తెలియజేయడం జరిగిందని వివరణ ఇచ్చారు.




## రేషన్ డీలర్లు నిబంధనలు పాటించాలి

*కల్లూరు, ఆగస్టు 24, ప్రభాతవార్త*



రేషన్ డీలర్లు నిబంధనలు పాటించనిచో చర్యలు తప్పవని తహశీల్దార్ పులి సాంబశివుడు తెలిపారు. తహశీల్దార్ కార్యాలయంలో శనివారం రేషన్ డీలర్లతో నిర్వహించిన మండల స్థాయి సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేషన్ షాపులలో ఇతర సరుకులు అమ్మరాదని, సమయపాలన తప్పనిసరిగా పాటించాలని, రాజకీయ జోక్యం చేసుకోరాదని, అనుమతి పొందిన డీలర్లు మాత్రమే దుకాణాలలో ఉండాలని వివరించారు. ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# గంగారంలో బిఫార్మసీ కాలేజ్

**రూ.9 కోట్లతో నిర్మిస్తున్న కళాశాలకు శంకుస్థాపన చేసిన ఎంపి దంపతులు**

**కళాశాలలో చదివిన ప్రతి విద్యార్థికి ఉద్యోగాలు : ఎంపి**

*సత్తుపల్లి, ఆగస్టు 24, ప్రభాతవార్త:*



సత్తుపల్లి మండలం, బి గంగారంలో సాయి స్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం, విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టు వారి సంయుక్త ఆధ్వర్యంలో నూతనంగా బిఫార్మసీ కళాశాల ఏర్పాటుకు శుక్రవారం హెటిరోడ్రగ్ అధినేత, ప్రముఖ పారిశ్రామికవేత్త, సాయి స్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్, రాజ్య సభ సభ్యులు డా. బండి పార్థసారథిరెడ్డి, సతీమణి కళావతిల చేతుల మీదుగా భూమి పూజ చేయడం జరిగింది. సాయి స్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో రూ. 9 కోట్ల అంచనా వ్యయంతో నూతన భవనాన్ని నిర్మిస్తున్నారు. హెటిరో ఇనిస్టుట్యూట్ ఆఫ్ ఫార్మామాటికల్ సైన్సెస్ (బి ఫార్మసీ) కళాశాలకు ఇప్పటికే అనుమతి వచ్చింది. ఈ కళాశాలలో నాలుగు సంవత్సరాలు ఈ కోర్సును విజయవంతంగా పూర్తి చేసిన విద్యార్థినీ, విద్యార్థులకు ఉద్యోగకల్పన చేయడానికి హెటిరో గ్రూఫ్ ఆఫ్ కంపెనీ సంస్థలు ఎప్పుడూ సిద్ధంగా ఉంటాయని పార్థసారథిరెడ్డి చెప్పారు. తమ కళాశాలలో బి ఫార్మసి కోర్సు పూర్తి చేసిన వెంటనే 100 శాతం ఉద్యోగాలు కల్పించాలనే ఉద్దేశంతో ఈ కళాశాలను ఇక్కడ ఏర్పాటు చేయడం జరిగిందని పార్థసారథిరెడ్డి అన్నారు. ఇప్పటికే మొదటి సంవత్సరం ఈ కళాశాలలో 60 మందితో కళాశాల తరగతులు ప్రారంభమయ్యాయని, కళాశాలకు కావాల్సిన ఫార్మ పరికరాలు, రసాయనాలతో పాటు సిబ్బందిని కూడా సమకూర్చడం జరిగిందని, కళాశాలకు అనుమతులు కూడా లభించినట్లు ప్రిన్సిపల్ డా. కొండా రవి కుమార్ తెలిపారు. ఇప్పటికే గంగారంలో సాయి స్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల ఏర్పా టు చేయడం వల్ల చుట్టు పక్కల గ్రామీణ ప్రాంతాలకు చెందిన యువతీ, యువకులు ఇంజనీరింగ్ విద్య దగ్గరలోనే అభ్యసించి ఎంతో మంది ఉద్యోగావకాశాలు పొందుతున్నారు. ఇప్పుడు ఈ కళాశాల ప్రాంగణంలో బి ఫార్మసి కళాశాల ఏర్పాటు చేయడం వల్ల మారుమూల గ్రామాలకు చెందిన యువతీ,యువకులకు ఈ ఫార్మసి విద్య అందుబాటులో తీసుకురావడమే కాకుండా ఎంతో మందికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్న హెటిరోడ్రగ్ అధినేత, రాజ్య సభ సభ్యులు బండి పార్థసారథిరెడ్డిని పలువురు అభినందించారు. విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి అన్విద, సాయి స్ఫూర్తి కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ డా. ఊటుకూరి శేషారత్న కుమారి, బి. ఫార్మసి కళాశాల ప్రిన్సిపల్ డా. కొండా రవి కుమార్, అన్ని ఇంజనీరింగ్ బ్రాంచ్‌ల విభాగాధిపతులు సాయి స్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు, ఫ్యాకల్టీ మెంబర్స్ పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డులకు ఎంపిక ముగ్గురు హెడ్‌మాస్టర్లు

*సత్తుపల్లి, ఆగస్టు 24, ప్రభాతవార్త:*




వచ్చేనెల 5వతేదీన జరగనున్న ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా యూనివర్సల్ మెంటార్స్ అ సోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అవార్డులు ఎంపిక కార్యక్రమాన్ని శనివారం హైదరాబాదు పార్కు హైస్టార్ హోటల్‌లో ఈ కార్యక్రమం చేపట్టింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు ప్రైవేటు హెడ్ మాస్టర్‌లకు అవార్డులు దక్కాయి. అవార్డులు పొందిన వారిలో సత్తుపల్లికి చెందిన మదర్‌థెరిస్సా టెక్నో స్కూల్ ప్రిన్సిపల్ నాయుడు వెంకటేశ్వరరావు, విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ వసుపులేటి నాగేశ్వరరావు, ముదిగొండ మండలం, గోకినేపల్లి గీతాంజలి పాఠశాల ప్రిన్సిపల్ ఎలిశెట్టి నాసరయ్యలను ఎంపిక చేసి అవార్డులు అందజేయడం జరిగింది. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా, విద్యార్థుల భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా విద్యా విధానంలో అనుసరించాల్సి న నూతన పద్ధతులు, సాంకేతిక నైపుణ్యం, సమర్థవంతమైన పాఠశాల నిర్వహణ, విద్యార్థులలో సృజనాత్మకత, జ్ఞాపక శక్తిని పెపొందించే విధానం తదితర అంశాల గురించి ప్రైవేటు పాఠశాలల నిర్వాహణకు తెలుగు రాష్ట్ర స్థాయి అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో యువర్‌సెల్ మింటాస్ అసోసియేషన్ సీఈవో సందీప్ గులాటి, అశుతోషన దుబే, ప్రైవేటు పాఠశాలల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె. మధుసుధన్ తదితర విద్యా వేత్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# స్వయం సహాయక గ్రూపులకు తక్కువ వడ్డీతో రూ. 20 లక్షలు మంజూరు చేస్తాం

**- పది నిమిషాల్లో గోల్డ్ రిలీజ్ చేస్తాం**

**- స్వయం సహాయక సభ్యుల సమావేశంలో రీజనల్ హెడ్ హనుమంత్‌రెడ్డి వెల్లడి**

*తల్లాడ, ఆగస్టు 24, ప్రభాతవార్త*




డ్వాక్రా గ్రూపులకు ఎలాంటి పూచికత్తు లేకుండా తక్కువ వడ్డీతో రూ. 20 లక్షలు మంజూరు చేస్తున్నట్లు యూనియన్ బ్యాంక్ రీజినల్ ప్రధాన అధికారి హనుమంత్‌రెడ్డి వెల్లడించారు. శనివారం మండల పరిధిలోని మల్లవరం రైతు వేదికలో యూనియన్ బ్యాంక్, సెర్ప్ ఆధ్వర్యంలో స్వయం సహాయక బృందాలు బ్యాంక్ అనుసంధానంపై గ్రామ దీపికలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రీజనల్ ప్రధాన అధికారి హనుమంత్‌రెడ్డి, డిప్యూటి రిజనల్ అధికారి ఎన్.సుధాకర్‌రావు, తల్లాడ యూనియన్ బ్యాంక్ సీనియర్ బ్రాంచి మేనేజర్ వి. రాజశేఖర్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం రీజనల్ హెడ్ మాట్లాడుతూ యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో రైతులకు, స్వయం సహాయక సభ్యుల సంక్షేమం కోసం బృహత్తర కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని వెల్లడించారు. అలాగే ఇన్సూరెన్సు సదుపాయం కూడా కల్పించడం జరుగుతుందని, బంగారు ఋణంపై సత్వరం 74 పైసల వడ్డీకే బంగారం తాకట్టుపై ఋణం అందించడం జరుగుతుందని, పది నిమిషాల్లో గోల్డ్ రిలీజ్ చేయడం కూడా జరుగుతుందని వెల్లడించారు. రీజనల్ హెడ్ సుధాకర్‌రావు,సీనియర్ మేనేజర్ రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ అర్హులైన స్వయం సహాయక గ్రూపులకు యూనియన్ బ్యాంకు అందించే కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, బహుమతులందజేశారు. ఏపిఎం చిన్న వెంకటేశ్వర్లు, ఆర్‌డి మేనేజర్ బి. గజేంద్ర, అసిస్టెంట్ మేనేజర్ ఎస్‌కె. మాధవి, యు. చలమయ్య, రామకృష్ణ, శ్రీనివాసరావు, నాగలక్ష్మి, ఆర్. రాంబాబు, సిసిలు సుభద్ర, నరసింహారావు, సుందరరావు, నాగమణి, భద్రమ్మ, స్వాతి పాల్గొన్నారు.



## తమ్మిలేరు బ్రిడ్జిపై ధర్నా చేసిన బీజేపీ నాయకులు

*సత్తుపల్లి, ఆగస్టు 13, ప్రభాతవార్త:*

సత్తుపల్లి టూ రాజమండ్రి వైపుకు వెళ్లే ప్రధాన జాతీయ రహదారిపై ఉన్న తమ్మిలేరు బ్రిడ్జిపై ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతినడంతో వాహన రాక పోకలకు చాలా ఇబ్బందిగా ఉందని, ఇట్టి బ్రిడ్జిని వెంటనే మరమ్మతులు చేయాలని బీజేపీ పార్టీ నాయకులు మంగళారం ఆందోళన చేపట్టారు. సత్తుపల్లి పట్టణ శివారులోని జేవీఆర్ పార్కు సమీపంలో పూర్వం నిర్మించిన ఈ తమ్మిలేరువాగుపై నిర్మించిన ఈ బ్రిడ్జి దెబ్బతినడం వల్ల వాహనదారులు భయం గుప్పెట్లో ర హదారులు కొనసాగిస్తున్నారని, ఈ బ్రిడ్జి స్థానంలో కొత్త బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని బ్రిడ్జి వద్ద బీజేపీ మండల, పట్టణ అధ్యక్షులు పాలకొల్లు శ్రీనివాస్, ఆచంట నాగస్వామిల ఆధ్వర్యంలో మంగళవారం బ్రిడ్జి వద్ద ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. అదే విధంగా ఇదే ఊరి బయట ఉన్న ఫ్లైఓవర్ బ్రిడ్జిపై కూడా పెచ్చికలు ఊడి బ్రిడ్జి దెబ్బతిందని, దీంతో పాటు సింగరేణి జేవీఆర్ఓసీ వద్ద, ఎన్టీఆర్ కెనాల్ వద్ద నిర్మించిన బ్రిడ్జి కూడా దెబ్బతిందని, ఈ దెబ్బతిన్న బ్రిడ్జిలన్నీ ప్రధాన రహదారిపై ఉండటం వల్ల వాహనదారులు రాక పోకలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని,వెంటనే జిల్లా మంత్రులు, స్థానిక ఎమ్మెల్యే జోక్యం చేసుకొని అధికారులచే మరమ్మతుల పనులు చేయించాలని ఈ సందర్భంగా బీజేపీ నాయకులు శ్రీనివాస్, నాగస్వామిలు కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సిహెచ్.వసంతరావు, శివ యాదవ్, విజయ్, శేషగిరిరావు, నర్సింహమూర్తి, నాగరాజు పాల్గొన్నారు.

## నిధులు కేటాయించాలని కోరుతూ మున్నూరుకాపుల మౌనదీక్ష

నేలకొండపల్లి, ఆగస్టు 24 (ప్రభాతవార్త):
రాష్ట్ర ప్రభుత్వం మున్నూరుకాపు కార్పోరేషన్‌కు వెంటనే నిధులు మంజూర్ చేయాలని డిమాండ్ చేస్తూ మున్నూరుకాపు సంఘం రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు శనివారం నేలకొండపల్లి నందు మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో మున్నూరుకాపు కులస్తులు మౌనదీక్ష



చేపట్టారు. నోటికి కర్చీఫ్‌లను కట్టుకుని వారు మౌనదీక్షలో పాల్గొన్నారు. అనంతరం, స్థానిక విలేకరులతో మున్నూరుకాపు సంఘం నాయకుడు, నేలకొండపల్లి మండల సిపిఐ సహాయ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మున్నూరుకాపు కులస్తుల కార్పోరేషన్ ఏర్పాటు చేసి ఆరు నెలలు అయినప్పటికి నేటి వరకు నిధులు విడుదల చేయకపోవడ శోచనీయమని అన్నారు. ప్రతి ఏడాది బడ్జెట్‌లో మున్నూరుకాపు సంఘం విద్యార్థుల అభివృద్ధి కోసం మూడు వేల కోట్ల రూపాయలు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు ఆకుల నరేష్, మండల కార్యదర్శి దేగల హరిప్రసాద్, కొరట్లగూడెం గ్రామ అధ్యక్షుడు మంకెనపల్లి రాము, మండల నాయకులు దేగల నరసింహారావు, ఏనుగుల శ్రీనివాసరావు, ఆకుల హరిప్రసాద్, సత్యాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## 31న ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం

నేలకొండపల్లి, ఆగస్టు 24 (ప్రభాతవార్త):
ఈ నెల 31వ తేదీన నేలకొండపల్లి లోని సిపిఎం పార్టీ కార్యాలయం నందు హైదరాబాద్ కాకతీయ కమ్యూనిటీ ఫౌండేషన్ , ఖమ్మం జిల్లా ఎన్నారై పేరెంట్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హస్పిటల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ వారు ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరంను నూతక్కి గంగాధరరావు నెలనెల వైద్య శిబిరం, భక్తరామదాసు సర్వీస్ సొసైటీ వారు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ఏటుకూరి రామారావు, పొన్నగాని శ్రీనివాసరావు శనివారం విలేకరులకు తెలిపారు. ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు వైద్య శిబిరం ఉంటుందన్నారు. ఈ ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరంను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ప్రారంభిసా_రని వారు చెప్పారు. ఈ ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## పుచ్చకాయల వెంకయ్య మృతి తీరని లోటు

### టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి

కామేపల్లి, ఆగస్టు 24 (ప్రభాతవార్త):
కామేపల్లి మండలం తాళ్ళగూడెం గ్రామానికి చెందిన పుచ్చకాయల వెంకయ్య పార్థివదేహానికి టిపిసిసి ప్రధాన కార్యదర్శి రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, కామేపల్లి సొసైటీ చైర్మన్, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పుచ్చకాయల వీరభద్రం, మాజీ ఎంపిటీసీ నల్లమోతు లక్ష్మయ్యలు శనివారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.వెంకయ్య మృతి తీరని లోటని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లకావత్ సునీత, మాజీ వార్డు మెంబర్ నల్లమోతు వెంకటనర్సయ్య,గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.




## పండితాపురంలో వైభవంగా వెంకటేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

### ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు, గ్రామస్తులు

కామేపల్లి, ఆగస్టు 24 (ప్రభాతవార్త):
కామేపల్లి మండలం పండితాపురం గ్రామ శివారులో వెంకటేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంను శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.నూతనంగా నిర్మించిన వెంకటేశ్వరస్వామి దేవాలయంలో వేద పండితులు గణపతి బొట్ల మధుసూదన్‌శర్మ ఆధ్వర్యంలో





వేదమంత్రోచ్చరణ మధ్య స్వామి విగ్రహ ప్రతిష్ట చేపట్టారు.అనంతరం స్వామివారికి విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు.వేలాది మంది భక్తులు ప్రతిష్ట కార్యక్రమానికి హాజరై భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గుడివాడ బిక్షపతి మంగతాయి, సాయి, మౌనిక, జక్కంపూడి ఉపేందర్, ప్రమీల, కొమ్ము నాగేశ్వరరావు, శిరీష, యర్రనాగుల సతీష్, ఉమారాణి, మాచర్ల చంద్రశేఖర్, రమ్యకృష్ణ, గ్రామస్తులు మాజీ సర్పంచ్ మూడు కృష్ణప్రసాద్‌నాయక్, సామినేని శ్రీను, వెంకన్న, ముదిరాజు సంఘం జిల్లా అధ్యక్షులు రావుల హన్మంతరావు, మామిళ్ళ వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి గాదె రాంబాబు, కోలా వెంకటేశ్వర్లు, చిలమర్తి నాగరాజు, శీలం నరేష్, గంటా శ్రీను, పందుల రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు రూ. 50 వేలు విరాళం ఇచ్చిన ఉపాధ్యాయులు

### బదిలీ అయిన ఉపాధ్యాయులను సన్మానించిన ఎంఈవో

సత్తుపల్లి, ఆగస్టు 24, (ప్రభాతవార్త):
సత్తుపల్లి పట్టణంలోని పాత సెంటర్‌లోగల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు పవన్, నర్సింహారావు, జయశ్రీ, లాల్ అహ్మద్‌లను పాఠశాల హెడ్ మాస్టర్ చిత్తులూరి ప్రసాద్ అధ్యక్షతన సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాశాఖ అధికారి మరియు మండల నోడల్ అధికారి ఎన్. రాజేశ్వరరావు హాజరై బదిలీ పై వెళ్లిన పై ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి వారు పాఠశాలకు అందించినటువంటి సేవలను ఎంఈవో రాజేశ్వరరావు కొనియాడారు.

**పాఠశాలకు రూ. 50 విరాళం అందించిన ఉపాధ్యాయులు :**
పాఠశాల నుండి పదోన్నతిపై బదిలీ అయి వెళ్లిన పాఠశాల విద్యా ప్రోత్సహ నిధికి రూ. 50 వేలు సీహెచ్ వెంకటేశ్వరరావు చేతుల మీదుగా హెడ్ మాస్టర్ చిత్తులూరి ప్రసాద్‌కు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ ప్రసాద్, డీఆర్‌డి చెన్నకేశ్వరరెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ నాగ సుధ, ఉపాధ్యాయులు నాగమణి, సరిత, రాణి కుమారి, ఉమ, మజీద్, తల్లిదండ్రులు ముకూర్, ఆశా, నాగలక్ష్మీ, సుమలత, ఏసుమణి తదితరులు పాల్గొన్నారు.






## కామేపల్లి తహాశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించిన అడిషనల్ కలెక్టర్

### గోవింద్రాల రేషన్ షాపు తనిఖీ

### నిత్యావసర సరుకులను సక్రమంగా పంపిణీ చేయాలి....

### అడిషనల్ కలెక్టర్ మధుసూదన్ నాయక్

కామేపల్లి, ఆగస్టు 24 (ప్రభాతవార్త):
కామేపల్లి తహాశీల్దార్ కార్యాలయాన్ని ఖమ్మం అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ) మధుసూదన్‌నాయక్ శనివారం ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా కార్యాలయం నిర్వహణ, సిబ్బంది పనితీరు,రైతులు ,ప్రజలు, విద్యార్థులకు అందిస్తున్న రెవిన్యూ సేవలు తదితర అంశాలను తహాశీల్దార్ సిహెచ్ సుధాకర్‌ను అడిగి తెలుసుకున్నారు.అనంతరం గోవింద్రాల







గ్రామంలో రేషన్ షాపును సైతం ఆకస్మికంగా తనిఖీ చేశారు.షాప్‌లో ఉన్న సరుకులను పరిశీలించారు.రేషన్ కార్డుదారులకు అందజేస్తున్న సరుకుల వివరాలను,పంపిణీ వివరాలను రేషన్ డీలర్‌ని అడిగి తెలుసుకున్నారు.పలు సలహాలు,సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో మండల రెవిన్యూ ఇన్స్‌పెక్టర్ సక్రు నాయక్, తహాశీల్దార్ కార్యాలయం సిబ్బంది మోసం రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు

ఆళ్లపల్లి ఆగస్టు 24 (ప్రభాతవార్త):
మండల కేంద్రంలో కేంద్రప్రభుత్వం నుండి వచ్చిన సైంటిస్టులు స్వప్నిల్ మగర్. శివ,ఏడిఏ తాతరావు,వ్యవసాయ భూములల్లో వేసిన ప్రకృతి పంటలను పరిశీలించారు.శనివారం ఆళ్లపల్లి రాయిపాడు గ్రామాలల్లో రైతులు పెనగట్ల పాపరావు వెంకటేశ్వర్లు సాగుచేస్తున్న వ్యవసాయ భూములల్లో వేసిన ప్రకృతి పంటలను పామాయిల్ తోటలను పరిశీలించారు అనంతరం వారు మాట్లాడుతూ రాయిపాడు గ్రామంలో గత మూడు సంవత్సరాల నుండి ప్రకృతి పంటలు వేస్తున్నారని, రైతులందరు ప్రకృతి పంటలపై దృష్టి పెట్టి వ్యవసాయం చేయాలని అవగాహన కల్పించారు.దానికి వ్యవసాయ అధికారుల సహకారం ఉంటుందని వారన్నారు. పామాయిల్ తోటలలో రైతులు పాగుచేసే విదానాన్ని తెలుసుకుని పామాయిలను సాగుచేస్తున్న రైతులందరికి సాంకేతిక సహాయం ఉంటుందని అన్నివిదాలుగా వ్యవసాయ అధికారులు అందుభాటులో ఉంటారని వారన్నారు ఈ కార్యక్రమంలో కేవికే కొత్తగూడెం కోఆర్డినేటర్ లక్ష్మీనారాయణమ్మ, ఏఓ. అనీల్ కుమార్, ఏఈఓలు వంశీ, విజయ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఆర్‌వోఆర్ చట్టం ముసాయిదా బిల్లుపై సలహాలు, సూచనలు అందజేయాలి

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**కొత్తగూడెం, ఆగస్టు 24 - ప్రభాతవార్త:**



ప్రభుత్వం ప్రవేశపెడుతున్న నూతన ఆర్‌వో ఆర్ చట్టం ముసాయిదా బిల్లుపై సలహాలు, సూచనలు అందజేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కోరారు. శనివారం ఐడీవోసీలోని సమావేశ మందిరంలో రెవెన్యూ అధికారులు, న్యాయవాదులు, రైతులు, యువకులు, పాత్రికే యులు, నిపుణులతో వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... భూ సమస్యల పరిష్కారానికి నూతన రెవెన్యూ చట్టం రూపొందించాలని ప్రభుత్వం సంకల్పించిందని, ఇందులో భాగంగానే నూతన రెవెన్యూ చట్టం 2024 ముసాయిదా బిల్లు రూపొందించిందని కలెక్టర్ చెప్పారు. నూతన చట్టం రూపకల్పనలో రైతులను, ప్రజలను, మేధావులను భాగస్వామ్యం చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం వర్క్‌షాప్‌లో నిర్వహించాలని ఆదేశించిందని కలెక్టర్ చెప్పారు. బిల్లు అంశాలు, రైతుల భూ రికార్డులు పకడ్బందీగా ఉండాలని, ఉద్దేశంతో ముసాయిదా బిల్లుపై మేధావులు విద్యావేత్తలు, రెవెన్యూ అధికారులు, రిటైర్డ్ అధికారులు, భద్రాద్రి కొత్తగూడెం బార్ అసోసియేషన్ సభ్యులు, రైతులు, రైతు సంఘం నాయకులు, తమ సూచనలు అందజేయాలని కలెక్టర్ కోరారు. రైతులు మాట్లాడుతూ... చట్ట మార్పు చేసేటప్పుడు భూ సర్వేనిర్వహించాలని, భూమిపై ఉన్న రైతులు మాత్రమే నమోదు చేయాలని అన్నారు. గ్రామస్థాయి రెవెన్యూ వ్యవస్థ ఉండాలని, పాత చట్టాలను మార్చి కొత్త చట్టాలలో ప్రతీ సంవత్సరం పహాణీలలో నమోదు ఉండాలని, శిస్తు వసూలు మళ్లీ పెట్టాలని, కాస్త కాలం ఉండాలని, ఆర్‌వోఆర్‌ను సవరించాలని, పొజిషన్ కాలం ఉండాలని, కబ్జా ఉన్న రైతులకే పట్టా ఇవ్వాలని, ప్రతీ గ్రామంలో గ్రామసభలు నిర్వహించి కొతనత చట్టం గురించి తెలపాలని, గ్రామాల వారీగా ఉన్న సర్వే నంబర్లలో భూమి ఎక్కువగా ఉంటుందని సరిచేయాలని, భూమి అమ్మిన వారి పేర్లను తొలగించాలని, ధరణి పోర్టల్ వల్ల రైతులకు చాలా నష్టం జరిగిందని, దాన్ని తీసివేయాలని అన్నారు. ఈ చట్టం ద్వారా గతంలో జరిగిన తప్పులు మళ్లీ జరగకూడదని, భూములను మ్యాపింగ్ చేయాలని, రైతుబందు తీసుకుంటున్న రైతుల భూములను పరిశీలించాల న్నారు. ఆధార్ నమోదుతో పాటు మరేదైనా కార్డు ఖచ్చితంగా తీసుకోవాలని, కొత్త చట్టంలో అప్పీల్ ఉండాలని, పొజిషన్ కాలం కూడా ఉండాలని, ప్రభుత్వం చట్టంపై రైతుల అభిప్రా యాలు తీసుకొని చట్టం చేయడం చాలా సంతో షంగా ఉందని, సాదా బైనామా చేసే అధికారం డివిజన్ అధికారులకు ఇవ్వాలని, గిఫ్టు రిజిస్ట్రే షన్‌లో సర్టిఫికెట్స్ అన్ని అప్‌లోడ్ చేయాలని, జమాబందీ జరగాలని, ఏ రైతు అప్పిలైన జిల్లా స్థాయిలో అయిపోవాలని, గ్రామాల వారీగా రికార్డులు చేపట్టాలని, భూ సమస్యల అప్పిలేట్ అధారిటీ జిల్లా స్థాయిలో ఉండేలా చూడాలని, ప్రతీ గ్రామంలో రెవెన్యూ ఉద్యోగి నియమిం చాలని కోరారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు దామోదర్, మధు, బార్ మెంబర్ సోమేష్, తహసీల్దార్లు, న్యాయవాదులు, రెవెన్యూ సిబ్బంది, రైతులు, అధికారులు, రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఇన్‌ఫార్మర్ నెపంతో మరోవ్యక్తిని హత్య చేసిన మావోలు

**చర్ల, ప్రభాతవార్త :**



ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా గంగలూరు పోలీసు స్టేషన్ పరిధిలోని జండాలత్‌లోని పుస్నార్ గ్రామంలో పూనమ్ లంచా అనే వ్యక్తిని ఇన్‌ఫార్మర్ నెపంతో మావో యిస్టులు హతమార్చారు. ఇందుకు సంబంధించిన వివరాలను సీపీఐ (మావోయిస్టు) గంగలూరు ఏరియా కమిటీ కార్యదర్శి లేఖ విడుదల చేశారు. పూనమ్ లంచాకు గతంలో 4 సార్లు హెచ్చరించడం జరిగిందని, మా పార్టీకు, ప్రజలకు వ్యతిరేకంగా పనిచేశాడని, పోలీసుల సుక్లీ నెట్‌వర్క్‌లో మా సమాచారాన్ని పోలీసు శిభిరాలను చేరవేస్తున్నాడని, దీని కారణంగా అతనికి మరణశిక్ష విధిచాల్సి వచ్చిందని పేర్కొన్నారు. లంచ పూనెం వంటి ప్రజా వ్యతిరేక, పార్టీ వ్యతిరేక పనులు ఎవ్వరూ కూడా చేయవద్దని ఆ లేఖలో ద్వారా కోరారు.

## లారీని ఢీకొన్న కారు... పలువురికి తీవ్ర గాయాలు

**పాల్వంచ క్రైం, ఆగస్టు 24 - ప్రభాతవార్త:**



పాల్వంచ నవభారత్ మైనింగ్ కాలేజీ వద్ద శనివారం రోడ్డు ప్రమాదం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం... ముందు వెళ్తున్న ఓ లారీ సడన్ బ్రేక్ వేయడంతో వెనుక నుంచి వస్తున్న ఓ లారీని ఢీకొంది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న పలువురికి తీవ్ర గాయాల య్యాయి. గాయపడిన వారిని స్థానికులు చికిత్స నిమిత్తం కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# రామయ్య సేవలో ట్రైకార్, అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్‌లు





**భద్రాచలం, ప్రభాతవార్త :**

తెలంగాణ షెడ్యూల్డ్ ట్రైబ్స్ కో.ఆప రేటివ్, ఫైనాన్స్ డెవెలప్‌మెంట్ కార్పొరే ఓషన్ చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్ బృందం భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని దర్శించుకున్నారు. శనివారం తెలంగాణ అటవీ శాఖ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్యతో కలిసి స్వామి వారి దర్శనానికి వచ్చిన బృందానికి దేవస్థానం ఈవో రమాదేవి, అర్చకస్వాములు మేళతా ళాలతో ఘనంగాస్వాగతం పలికారు. ముందుగా బలిపీఠం వద్ద పూజలు నిర్వహించి, గర్భగుడిలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం లక్ష్మీతా యారు అమ్మవారిని, ఆంజనేయ స్వామివారిని దర్శించుకు న్నారు. అర్చకస్వాములు స్వామివారి విశిష్టతను తెలిపి పట్టువస్త్రాలు, తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ట్రైకార్ జీఎం శంకర్‌రావు, అడిషనల్ మేనేజర్ లక్ష్మీప్రసాద్, ఎస్‌వో భాస్కర్, ఈవో రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

## జైలును సందర్శించిన న్యాయమూర్తి




**ఖమ్మం లీగల్, ఆగస్టు 24, ప్రభాతవార్త:**

జిల్లా న్యాయసేవ సంస్థ కార్యదర్శి ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి కెవి చంద్రశేఖర్‌రావు శనివారం జిల్లా జైలును సందర్శించారు. మొదట ములకాత్ జరిగే ప్రాంతాన్ని సందర్శించిన ఆయన ములాకత్ ప్రక్రియను పరిశీలించారు. అనంతరం మహిళా బ్యాంకును సందర్శించిన న్యాయమూర్తి వారికే ఏదైనా సమస్యలు ఉన్నాయా అని విచారించారు. డ్రగ్స్ కేసులో పట్టుబడితే కఠిన శిక్షలు ఉంటాయన్నారు. న్యాయసేవలు, ప్లీ బార్గేయినింగ్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సూపరింటెం డెంట్ ఏ శ్రీధర్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ తొర్రికొండ శ్రీను తదితరులు పాల్గొన్నారు.


**విలేకరులు కావలెను**

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.

అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

ఖమ్మం జిల్లా : కూసుమంచి, తిరుమలాయపాలెం, వైరా టౌన్, ఏన్కూరు, ఖమ్మం టౌన్, అర్బన్, క్రైం, వ్యవసాయం,

భద్రాద్రి కొత్తగూడెం : సుజాతనగర్, మణుగూరు రూరల్,

వార్త

సంప్రదించ వలసిన చిరునామా

జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364